ప్రజావీక్షణం
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400


# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :248 02 ఆదివారం ఆగస్టు 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


PJV ప్రజా వీక్షణం టీవి
Subscribe

## ఈ20 పెట్రోల్‌పై కేజ్రీవాల్ యుద్ధం:

### 'అధ్యయనం లేదు.. స్పష్టత లేదు' అంటూ తీవ్ర విమర్శలు

- ఇలాంటి నిర్ణయాల వల్ల ప్రజలు నష్టపోతారన్న కేజ్రీవాల్
- వాహనాల మైలేజ్ గణనీయంగా పడిపోతుందని ఆందోళన
- ఈ20 విధానం ఏమాత్రం శ్రేయస్కరం కాదని వ్యాఖ్య



కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా వేగంగా అమలు చేస్తున్న ఈ20 (20 శాతం ఇథనాల్ కలిపిన) పెట్రోల్ విధానంపై ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. సరైన అధ్యయనాలు, స్పష్టమైన ప్రణాళికలు లేకుండానే ఈ విధానాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖల మధ్యే ఈ విషయంపై ఎలాంటి సమన్వయం, స్పష్టత లేవని ఆయన ఎద్దేవా చేశారు. ...మిగతా 2 లో...

## అజిత్ దోవల్‌కు లోక్‌మాన్య తిలక్ జాతీయ పురస్కారం:

### అమిత్ షా చేతుల మీదుగా ప్రధానం

- పుణేలో తిలక్ 106వ జయంతి సందర్భంగా పురస్కారం అందజేత
- కార్యక్రమంలో పాల్గొన్న ఫడ్నవిస్, ఏక్ నాథ్ షిండే, సునేత్ర పవార్
- జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు రూ. 1 లక్ష నగదు బహుమతి



దేశ భద్రత, కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్లలో తిరుగులేని సేవలు అందించిన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌ను 'లోక్‌మాన్య తిలక్ జాతీయ అవార్డు' వరించింది. మహారాష్ట్రలోని పుణే లో ఈరోజు బాలగంగాధర్ తిలక్ 106వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్ర మంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అజిత్ దోవల్‌కు అందజేశారు. ...మిగతా 2 లో...

### విద్వేషపూరిత ప్రసంగాలపై

## అసెంబ్లీలో బిల్లు

- రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చ

హైదరాబాద్,ఆగస్ట్1( ప్రజా విక్షణం):



తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసే లోపు ఓ నివేదికను సమర్పించే దిశగా ఈ కమిటీ కార్యాచరణ రూపొందించనుంది.

...మిగతా 2 లో...



## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

- అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ
- పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం
- నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు
- భూముల ధరల సవరణతో ఆదాయం 20శాతం వరకు పెరుగుదల
- త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం
- కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్1( ప్రజా విక్షణం):

ధరణి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలి పారు. ధరణి నుంచి భూభారతి వరకు లావాదేవీలపై విచారణ జరుపుతున్నట్లు తెలి పారు. పేదల భూములను కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ...మిగతా 2 లో...

### ఒక్కరోజులో రెండు లక్షలు దాటిన

## మీసేవ లావాదేవీలు...

- తొలిసారి రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు
- దేశంలోనే నెంబర్ వన్ గా మీసేవ ఆన్‌లైన్ ప్లాట్ ఫార్మ్
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఆగస్ట్1( ప్రజా విక్షణం):

ప్రభుత్వ సేవలు, లావాదేవీలను ఆ÷-లనైన్ లో ఒకే వేదిక మీద అందిస్తోన్న మీసేవ మరొక రికార్డును నమోదు చేసింది. శుక్రవారం ఒక్క రోజే 2,20,172 లావాదేవీలు నమోదు అయ్యాయి. ఇలా ఒకే రోజు రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు జరిగాయని ఐటిశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు వెల్లడించారు. ...మిగతా 2 లో...



## సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

- ఎన్నో వార్తలను వాటిదావారేనే వెలుగు చూస్తున్నాయి
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

హైదరాబాద్,ఆగస్ట్1( ప్రజా విక్షణం):

యువతరం కొత్త తరహాలో దిల్లీలో కదం తొక్కిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారని చెప్పారు. వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం. అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు. సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు.



...మిగతా 2 లో...

### భోగాపురం విమానాశ్రయంతో ...

# ఉత్తరాంధ్రకు కొత్త దశ

- ఉత్తరాంధ్ర... ఇకపై ఉత్తమ ఆంధ్ర
- ఎయిర్ పోర్టుకు నాడు కొబ్బరి కాయ కొట్టాం... నేడు గుమ్మడి కాయ కట్టాం
- మోదీ నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ అభివృద్ధి చేస్తాం... 8 ప్రాధాన్యత ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- వంశధార-గోదావరి నదులను అనుసంధానిస్తాం
- అభివృద్ధిని అడ్డుకున్న పార్టీ అడ్రస్ లేకుండా పోయింది
- మోదీ లాంటి నాయకుడు దేశానికి లభించడం అదృష్టం
- 2047 వికసిత్ భారత్ మోదీతోనే సాధ్యం
- భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు
- అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిన ప్రధాని మోదీ
- రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు రాత్రి-పగలు కష్టపడుతున్నారన్న ప్రధాని మోదీ

భోగాపురం, ఆగస్టు 1 ( ప్రజా విక్షణం):

ఉత్తరాంధ్ర ఇకపై అభివృద్ధిలో ఉత్తమ ఆంధ్రగా ఉండబోతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో ఉత్తరాంధ్ర దశ-దిశ మారబోతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ...మిగతా 2 లో...




## క్షమాపణలు కాదు... కేసుల ఎత్తివేతపై మాట్లాడండి

- ప్రధాని మోదీ క్షమాపణలపై అభిజిత్ దీప్కే ప్రశ్నలు

న్యూఢిల్లీ,ఆగస్ట్1( ప్రజా విక్షణం):

విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'రీల్‌లో మాత్రమే క్షమిస్తారా? లేక విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఉపసంహరించుకుంటారా?' అంటూ ఆయన సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించారు.



...మిగతా 2 లో...

## కొత్త శిఖరాలకు తెలంగాణ ఆర్థికాభివృద్ధి

- తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిక
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్1( ప్రజా విక్షణం):

తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, గతేడాదితో పోలిస్తే రూ.38,900 పెరిగిందని ఆయన వెల్లడించారు. ఒకే ఏడాదిలో 10.23 శాతం వృద్ధి నమోదు చేయడం తెలంగాణ ఆర్థిక వృద్ధికి నిదర్శనమని అన్నారు. దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచిందని పేర్కొంటూ.. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, పరిశ్రమల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి కారణంగానే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విధానపరమైన పాలన, పారదర్శక నిర్ణయాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం వల్ల తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ అభివృద్ధి ఫలాలు ముఖ్యంగా మహిళలు, రైతులు, యువతకు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దంలో నెలకొన్న నిరాశను తొలగించి ప్రజల్లో కొత్త ఆశావాదాన్ని నింపామని, తెలంగాణను దేశంలో అభివృద్ధికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న సంవత్సరాల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో తెలంగాణ మరింత పురోగతి సాధిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.



# సంపాదకీయం

## ఉత్తరాంధ్రకు మణిహారం భోగాపురం!

పోర్టులు, ఎయిర్‌పోర్టులు, సువిశాల సముద్రతీరం కలిగి ఉండడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కలసి వచ్చే అంశం. రోడ్లు గ్రామాలను అనుసంధానిస్తే, రైల్వేలు పరిశ్రమలను కలుపుతాయి. ఓడరేవులు దేశాల మధ్య వ్యాపారాన్ని విస్తరిస్తే, విమానాశ్రయాలు ప్రపంచ స్థాయి అవకాశాలను ముంగిట్లోకి తీసుకొస్తాయి. నేటి గ్లోబల్ ఎకానమీలో అంతర్జాతీయ స్థాయి ఏవియేషన్ రవాణా వ్యవస్థ ఉంటేనే విదేశీ పెట్టుబడులు, పర్యాటకం, పారిశ్రామిక ఎగుమతులు, రియల్ ఎస్టేట్, ఉద్యోగావకాశాలు విస్తరిస్తాయి. దీంతో అభివృద్ధి వేగంగా సాగడానికి దోహదపడుతుంది. ఎపిలో అనేక సహజ వనరులు ఉన్నప్పటికీ గతంలో నిర్లక్ష్యం చేశారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక అనేక రంగాల్లో అభివృద్ధి కళ్లకు కనిపిస్తోంది. ఓ వైపు భోగాపురం ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వచ్చింది. ప్రధాని మోడీ దీనిని ప్రారంభించడం ద్వారా ఉత్తరాంధ్ర కు గేట్‌వేను తెరిచారు. అమరావతలి రాజధాని నిర్మాణం కూడా శరవేగంగా సాగుతోంది. అలాగే పోలవరం పూర్తి కావస్తోంది. ఇవన్నీ నిజానికి జగన్ హచయాంలోనే పూర్తి కావాల్సిన ప్రాజక్టులు. కానీ జగన్ నిర్లక్ష్యం కారణంగా వీటిని పక్కన పెట్టారు. మనమెంతకాలం ఉంటామన్నది పక్కన పెట్టి అభివృద్ధిలో మనదైన ముద్ర వేస్తే చిరకాలం ప్రజలు గుర్తుంచుకుంటారు. దశాబ్దాలుగా విశాఖపట్నం ఉత్తరాంధ్రకు ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా వర్ధిల్లుతున్నా, ప్రస్తుతం ఉన్న విశాఖ విమానాశ్రయం పూర్తిస్థాయి పౌర విమానాశ్రయం కాదు. ఇది నావల్ డాక్ వారి విమానాశ్రయం కావడంతో చంద్రబాబు భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయా నికి నిర్ణయించారు. విశాఖ పట్టణానికి ఇది దగ్గరగా ఉండడ, ఉత్తరాంధ్రకు కూడా కలసి వచ్చే అంశం. విశ్శాఖ పూర్తిస్తాయి విమానాశ్రయం కాకపోవడంతో ప్రముఖ ఎయిర్‌లైన్స్ సంస్థలు విశాఖకు తగినన్ని సర్వీసులు నడపలేక పోయాయి. విశాఖపట్నం ఐటీ, ఫార్మా, వైద్యం, విద్య పర్యాటక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా ఎదుగుతున్న వేళ, ఒక పూర్తిస్థాయి పౌర అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఏర్పడింది. అందుకే ఎపి విభజన తరవాత చంద్రబాబు భోగాపురం కోసం నిర్ణయించారు. 2014లో విశాఖ సమీపంలోని భోగాపురాన్ని గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి అనువైన ప్రాంతంగా గుర్తించారు. 2019 ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. కేవలం విమానాశ్రయమే కాకుండా ఏరోసిటీ, విమానాల మరమ్మతులు, పైలట్ శిక్షణ కేంద్రాలతో కూడిన లాజిస్టిక్స్ హబ్‌గా దీనిని డిజైన్ చేశారు. భూసేకరణ చేపట్టి, ఇళ్లు కోల్పోయిన 390 కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు ప్రత్యేక కాలనీలు నిర్మించారు. అన్నింటికి మించి రామ్మోహన్ నాయుడును ఎన్‌డిఎలో పౌర విమానయాన శాఖ మంత్రిగా నియించయుకోవడం ద్వారా పనులు చకచకా చేయించుకోగలిగారు. చంద్రబాబు సిఎంగా కొనసాగివుంటే 2019లోనే ఇది పూర్తయ్యేది. దాదాపు 12 ఏళ్ల తరవాత మళ్లీ రెండోదఫా చంద్రబాబు అధికారంలోకి వచ్చాక భోగాపురం వేగం పుంజుకుని చకచకా పనులు పూర్తి చేసుంది. ఇలా చరిత్రలో 2026 ఆగస్టు 1 నూతన అధ్యాయానికి నాంది పలికింది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, భోగాపురంలో నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని' ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయడం విశేషం. సాధారణంగా విమానాశ్రయాలు రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. కానీ కొన్ని ప్రాజెక్టులు మాత్రమే ఒక ప్రాంత ఆర్థిక రూపురేఖలను పూర్తిగా మార్చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సరిగ్గా అటువంటి ప్రాజెక్టే! మౌలిక సదుపాయాల కల్పన ఏ ప్రాంత ఆర్థికాభివృద్ధికైనా పునాది వంటిది. ఈ ఆలోచనా సరళితోనే కూటమి ప్రభుత్వం భోగాపురం విమానాశ్రయాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దింది. నిజానికి ఇది 2019లోపే పూర్తయి వుంటే పరిస్తితి మరోలా ఉండేది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ మౌలిక వసతుల విప్లవంలో భోగాపురం ప్రాజెక్టు ఒక మచ్చుతునక! జాతీయ రహదారులు, రైల్వేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల అనుసంధానం ద్వారా దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే క్రమంలో ఇది మరో చరిత్రాత్మక విజయం. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భోగాపురం అనేది కేవలం ఒక కనెక్టివిటీ మాత్రమే కాదు. ఆత్మవిశ్వాసానికి, సరికొత్త అవకాశాలకు, ఉన్నత ఆశయాలకు సంకేతం. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్‌కు, పారిశ్రామిక ఆవిష్కరణలకు ఉత్తరాంధ్ర ఇప్పుడు చిరునామాగా నిలవనుంది. 2024లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఈ ప్రాజెక్టు మళ్లీ శరవేగంగా పట్టాలెక్కింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించగా, కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు క్షేత్రస్థాయిలో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ రాత్రింబవళ్లు పనులు జరిగేలా చర్యలు తీసుకున్నారు. సుమారు రూ.4,700 కోట్ల భారీ వ్యయంతో 2,700 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిర్మించిన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే అత్యంత ఆధునిక గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులలో ఒకటి. ఇక్కడ నిర్మించిన 3.8 కిలోమీటర్ల సుదీర్ఘ 'కోడ్ 4ఈ' రన్‌వే ద్వారా భారీ అంతర్జాతీయ విమానాలు కూడా సునాయాసంగా ల్యాండ్ అవుతాయి. ప్రాథమికంగా ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా ఈ టెర్మినల్ రూపుదిద్దుకుంది. ప్రకృతి విపత్తులను సైతం తట్టుకునేలా అత్యున్నత ప్రమాణాలతో దీనిని నిర్మించారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి ర ఆవడంతో ఉత్తరాంధ్రలోని ఫార్మా, సీఫుడ్, పండ్లు, పూలు, వస్త్ర పరిశ్రమల ఎగుమతులకు అవకాశాలు పెరగడంతో పాటు యువతకు పెద్ద ఎత్తున ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి

నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదన్నారు. మరోవైపు భూముల ధరల సవరణతో రిజిస్ట్రేషన్ల ఆదాయం 20శాతం వరకు పెరిగిందని పొంగులేటి తెలిపారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు.కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు.

## భోగాపురం విమానాశ్రయంతో ...ఉత్తరాంధ్రకు కొత్త దశ

మొదటిపేజీ తరువాయి

భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారమని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన జీఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇద్దరూ ఉత్తరాంధ్ర వారేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని మోదీ సహకారంతో... కేంద్రం అందిస్తున్న తోడ్పాటుతో గత రెండేళ్లలో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమీకరించామని, వాటి ద్వారా 5.57 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సెంటిమెంట్ నిలబెట్టింది ప్రధాని నరేంద్ర మోదీనేనని చెప్పారు. అలాగే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రత్యేక ఆర్థిక వెసులుబాటు కలిగించి...స్టీల్ ప్లాంట్ పునర్ వైభవం సాధించేలా ప్రధాని సహకరిస్తున్నారని సీఎం తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని సహకరించారన్నారు. మూడేళ్లల్లో రూ.2,784 కోట్లతో 8 సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి అనుమతులు వచ్చాయని... దానికి నిధులు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నెల 14న గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని, వంశధార?గోదావరి అనుసంధానం కూడా చేపడతామని వెల్లడించారు. పర్యాటకం, ఫార్మా, రేర్ ఎర్త్ ఖనిజాలు, జాతీయ రహదారులు, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఉత్తరాంధ్ర కేంద్రంగా మారుతుందని చెప్పారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి మారి, భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.విశాఖ ఉక్కు పరిరక్షణ, విశాఖ రైల్వే జోన్, పోలవరం, అమరావతికి కేంద్ర సహకారం అందించిన ప్రధాని మోదీకి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింప చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. ఒకప్పుడు "ఎర్రబస్సే రాదు" అని వెక్కిరించిన చోట నేడు ప్రపంచస్థాయి ఎయిర్‌బస్ దిగుతోందని, అభివృద్ధిని అడ్డుకున్నవారు అడ్రస్ లేకుండా పోయారని వ్యాఖ్యానించారు.

## సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

మొదటిపేజీ తరువాయి

వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు. 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు చూడటం లేదు. నేటి యువత న్యూస్‌ను రీల్స్ రూపంలో చూస్తోందని కేటీఆర్ అన్నారు.తెలంగాణలోనే ఎన్నో సందర్భాల్లో వార్తను వార్తలా రాయలేని పరిస్థితి లేదా..? ఒక అమ్మాయి మీద లైంగిక దాడి జరిగింది.. కేంద్ర మంత్రి కుమారుడు ఈ దుర్మార్గమైన పని చేశాడని ఆ అమ్మాయి తల్లీదండ్రులు వచ్చి ఫిర్యాదు చేస్తే వారం రోజులు ఏ మీడియా రిపోర్ట్ చేసింది..? సోషల్ మీడియానే లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో 'రాజ్యాంగం ? ప్రజాస్వామ్యం ? పత్రికా స్వేచ్ఛ' అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. లగచర్లలో గిరిజనుల మీద అకృత్యాలు జరిగితే ఏ మీడియా రాసింది.. నేను ఈ మాట అంటున్నందుకు దయచేసి ఎవరూ ఏం అనుకోవద్దు.. వాస్తవాలు చెబితే చేదుగానే ఉంటాయి. ఈ రోజున్న పరిస్థితుల్లో డైరెక్టుగా శాసనసభలో, బయట ప్రభుత్వంలో ఉన్న పెద్దలు జర్నలిస్టుల పట్ల అసహనం వ్యక్తం చేస్తే కూడా ఏ మీడియా ప్రశ్నించింది.. ? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి విషయంలో విద్యార్థులు కదం తొక్కే దాకా ఏ మీడియా రాసింది..?ఎక్కడుంది పరిశోధనాత్మక జర్నలిజం.. ఉందా..? నేను ఈ మాట అంటే మీలో చాలా మందికి మళ్లీ నాలో అహంకారం కనబడొచ్చు. నేను ఉన్నది ఉన్నట్టుగా అడుగుతున్నా.. ఉన్నదా రాసే పరిస్థితి.. చెప్పే పరిస్థితి ఉన్నదా..? అందరి ముందటే అడుగుతున్నా స్వేచ్ఛగా, నిర్భీతిగా పరిశోధనాత్మక కథనాలు వస్తున్నాయా..? వాస్తవాలు చెబితే నచ్చవన్నారు.

## విద్వేషపూరిత ప్రసంగాలపై అసెంబ్లీలో బిల్లు

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు పాల్గొన్నారు. మరోసారి హేట్ బిల్, స్పీచ్ బిల్లు కాపీలను సభ్యులందరికీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ ఇచ్చారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. వారం రోజుల్లో మరోసారి తమ కమిటీ సమావేశం కానుందని తెలిపారు. వచ్చే సమావేశంలో సభ్యులందరీ నుంచి సూచనలను తీసుకుంటామని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. శాసనసభలో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా తమ కమిటీ నివేదిక సిద్ధం చేస్తుందని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలతో పాటు సమాజంలో పేరొందిన వారి సలహాలు తీసుకుంటామని అన్నారు. వ్యక్తుల గౌరవం కాపాడే విధంగా తమ కమిటీ నివేదిక ఉంటుందని వివరించారు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఈ20 పెట్రోల్‌పై కేజ్రీవాల్ యుద్ధం: 'అధ్యయనం లేదు.. స్పష్టత లేదు' అంటూ తీవ్ర విమర్శలు

మొదటిపేజీ తరువాయి

ఈ20 పెట్రోల్ వల్ల వాహనాల మైలేజీ ఎంత తగ్గుతుందనే దానిపై ఒక మంత్రిత్వ శాఖ 2 నుంచి 5 శాతం అని చెబితే, మరొకటి 4 శాతం అని చెబుతోందని కేజ్రీవాల్ ఎత్తిచూపారు. శాస్త్రీయమైన ఆధారాలు లేకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్ల సామాన్య వాహనదారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ20 పెట్రోల్ వాడటం వల్ల వాహనాల ఇంజిన్లు వేగంగా దెబ్బతింటున్నాయని, మైలేజ్ గణనీయంగా పడిపోయి వాహనదారులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ ఈ విధానాన్ని ఎందుకు నిర్బంధంగా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇందులో ప్రభుత్వానికి ఉన్న స్వార్థ ప్రయోజనాలేమిటో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు, వాహనదారుల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్న ఈ20 పెట్రోల్ విధానం ఏమాత్రం శ్రేయస్కరం కాదని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయంపై పునరాలోచన చేసి విధానాన్ని సమీక్షించాలని కేజ్రీవాల్ కోరారు.

## అజిత్ దోవల్‌కు లోక్‌మాన్య తిలక్ జాతీయ పురస్కారం: అమిత్ షా చేతుల మీదుగా ప్రధానం

మొదటిపేజీ తరువాయి

ఈ వేడుకలో లోక్‌మాన్య తిలక్ స్మారక్ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ రోహిత్ తిలక్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలు ఏక్ నాథ్ షిండే, సునేత్ర పవార్‌లతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అవార్డు కింద ఒక జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు రూ. 1 లక్ష నగదు బహుమతిని అందజేశారు.దేశ భద్రత, దౌత్యం, ఇంటెలిజెన్స్ రంగాలలో సుదీర్ఘ అనుభవం ఉన్న అజిత్ దోవల్ (81) భారత రక్షణ వ్యవస్థలో కీలక పాత్ర పోషించారు. 'ఆపరేషన్ బ్లాక్ థండర్', డోక్లామ్ వివాదంలో వ్యూహాత్మక దౌత్య చర్చలు, బాలాకోట్ వైమానిక దాడుల రూపకల్పనలో ఆయన పాత్ర అత్యంత ప్రశంసనీయం.1968 కేరళ కేడర్‌కు చెందిన ఈ మాజీ ఐపీఎస్ అధికారి, మూడు దశాబ్దాలకు పైగా భారత ఇంటెలిజెన్స్‌లో పనిచేసి, ఆ తర్వాత ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్‌గా సేవలు అందించారు. మిజోరం, సిక్కిం, పంజాబ్, జమ్మూకశ్మీర్ వంటి తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలతో పాటు ఇస్లామాబాద్, లండన్‌లలో భారత దౌత్య కార్యాలయాల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తమ రంగాల్లో సేవలు అందిస్తూ భారత్‌ను అత్యున్నత స్థాయిలో నిలిపిన ప్రముఖులకు ప్రతి ఏటా ఈ లోక్‌మాన్య తిలక్ జాతీయ అవార్డును ప్రధానం చేస్తున్నారు.

## ఒక్కరోజులో రెండు లక్షలు దాటిన మీసేవ లావాదేవీలు...

మొదటిపేజీ తరువాయి

మీసేవ డిజిటల్ ఎ÷–లాట్ ఫామ్ ను మరింతగా అభివృద్ధి చేయటం, సేవలను విసృత పరచటం, ఆమేరకు ప్రజల వాడకాన్ని ప్రోత్సహించటంలో ప్రజాప్రభుత్వం చొరవచూపిస్తోంది. దీంతో కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. రాష్ట్ర పౌరులకు వేగంగా, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలను అందించేందుకు మీసేవ వేదికను ప్రభుత్వం నిరంతరం బలోపేతం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఒక్క రోజులో రికార్డు స్థాయిలో ఎలాంటి అవాంతరాలు లేని లావాదేవీల ద్వారా దేశంలోనే నెంబర్ వన్ గవర్నమెంట్ ఆలనైన్ ఎలాట్ ఫార్మ్ గా మీ సేవ నిలిచిందని మంత్రి అన్నారు. రతీ రోజు సరాసరి 70 నుంచి 80 వేల కార్యకలాపాలు మీసేవ ద్వారా నమోదవుతాయి. శుక్రవారం ఒకే రోజులో 2.20 లక్షలకు పైగా లావాదేవీలు నమోదయ్యాయి. వీటిల్లో ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన ఫ్యామిలీ కార్డు, రవాణాశాఖ, ఆదాయ ధృవీకరణ పత్రాల అప్లికేషన్లు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ఘనత తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ సేవల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని మంత్రి ప్రకటించారు. పనితీరును మెరుగుపరచడం, సేవల లభ్యతను విస్తరించడం, కొత్త పౌర సేవలను అందుబాటులోకి తీసుకురావడం, సాంకేతిక, మౌలిక వసతులను బలోపేతం చేయడం లాంటి చర్యల ఫలితంగానే ఈ మైలురాయి సాధ్యమైందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మీసేవ కేంద్రాల ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు సేవలను అందించడంలో విశేష కృషి చేసిన నిర్వాహకులు, సాంకేతిక బృందాలను మంత్రి అభినందించారు.

## క్షమాపణలు కాదు...కేసుల ఎత్తివేతపై మాట్లాడండి

మొదటిపేజీ తరువాయి

ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో, కొందరు ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై ప్రధాని స్పందిస్తూ, ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో విడుదల చేశారు. తనను, తన తల్లిని దూషించిన వారిని తాను క్షమిస్తున్నానని, వారిని శిక్షించడం కంటే సరైన మార్గంలో నడిపించడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. వీడియోపై స్పందించిన అభిజీత్ దిప్కే, 'క్షమించామని చెప్పడం సరిపోదు. విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఎత్తివేస్తారా?' అని ప్రశ్నించారు. అలాగే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక కెమెరామెన్‌పై అనుచిత పదజాలం ఉపయోగించిన వీడియోను ప్రస్తావిస్తూ, 'ఈ దేశంలో రెండు రకాల చట్టాలా? యువతకు ఒకటి, అధికార పార్టీకి మరొకటా?' అని విమర్శించారు. కాగా, ప్రధానమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆరోపణలతో నోయిడాకు చెందిన ఓ బాలికపై కేసు నమోదైంది (ఏజీనిబిజీస ఓజీనిబిజీస ÷ఔసనీబి।బబి). తాజాగా ఆమె వీడియో విడుదల చేసి దేశ ప్రజలకు, ప్రధానమంత్రికి క్షమాపణలు చెప్పింది. తాను చేసిన వ్యాఖ్యలపై పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. కాగా, నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసుల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

## ఏలూరు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షురాలు ఆకుల అరుణ కుమారి ఆధ్వర్యంలో కొయ్యలగూడెంలో ఘనంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ!

కొయ్యలగూడెం ఆగస్టు 1 (ప్రజా వీక్షణం)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్య మరియు పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు ఆదేశాల మేరకు కొయ్యలగూడెం పట్టణంలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు ఆకుల అరుణ కుమారి అధికారులతో కలిసి ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మరీ స్వయంగా పింఛన్లను అందజేస్తూ ఆమె ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## వేలేరుపాడు మండలంలో భారీ వర్షాలు, వరద ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు!





### ప్రజల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం -- వరద బాధితులను ఆదుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు!

### వరద ప్రభావిత ప్రాంతాల్లో విస్తృత పర్యటన -- సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశంలి

వేలేరుపాడు ఆగస్టు 1(ప్రజా వీక్షణం)

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలు వరద ముంపునకు గురికావడంతో శనివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వరద ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. మొదటగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్‌తో కలిసి వేలేరుపాడు ఎమ్మార్వో కార్యాలయంలో పరిస్థితులపై సమీక్ష నిర్వహించి అధికారులను అప్రమత్తం చేశారు. అనంతరం ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్‌తో భేటీ అయి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి సహాయక చర్యలను పరిశీలించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సహాయక శిబిరాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు నిత్యావసర వస్తువులు, తాగునీరు, ఆహార పంపిణీని వేగవంతం చేయాలని సూచించారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, అవసరమైన ప్రతి సహాయం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటో ఓందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు మండల టీడీపీ అధ్యక్షుడు అమరవరపు అశోక్, మేచినేని సంజయ్, శివరాం, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రవరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సుబ్బలక్ష్మిని ఆప్యాయంగా పరామర్శించిన టీడీపీ నాయకులు మాజీ జెడ్పీటీసీ శీలం వెంకటేశ్వరరావు

వీరభద్రవరం ఆగస్టు 1 (ప్రజా వీక్షణం)

సమాజంలో కష్టకాలంలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన నాయకత్వ లక్షణం అని నిరూపిస్తూ, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ మరియు మాజీ ఎంపీపీ అయిన శీలం వెంకటేశ్వరరావు మానవతా దృక్పథంతో ముందుకు వెళ్లారు. వివరాల్లోకి వెళితే ఏలూరు జిల్లాలోని టి. నర్సాపురం మండలం, వెలగపాడు పంచాయతీ పరిధిలోని వీరభద్రవరం గ్రామానికి చెందిన నరదల సత్యనారాయణ భార్య సుబ్బలక్ష్మి గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆమె, ఇటీవల కోలుకుని ఇంటికి తిరిగి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే, టీడీపీ నాయకులు శీలం వెంకటేశ్వరరావు స్వయంగా వీరభద్రవరం గ్రామంలోని సుబ్బలక్ష్మి నివాసానికి వెళ్లారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా శీలం వెంకటేశ్వరరావు సుబ్బలక్ష్మి కి మనోధైర్యం కల్పించారు. కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ, అవసరమైన వైద్య సహాయం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. పార్టీకి అతీతంగా కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో ముందుండే నాయకులు ఇలా స్వయంగా వచ్చి పరామర్శించడం పట్ల గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీరామవరంలో కుటుంబానికి ఆసరాగా నిలిచిన 'ఎన్టీఆర్ భరోసా'..

### కోటేశ్వరమ్మకు పెన్షన్ అందజేసిన కూటమి నాయకులు

శ్రీరామవరం ఆగస్టు 1 (ప్రజా వీక్షణం)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, ఏపీ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు ,పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, అలాగే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలం ఏపీ గుంట పంచాయతీ పరిధిలోని శ్రీరామవరంలో "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నాడూ ఘనంగా నిర్వహించారు .ఇటీవల శ్రీరామవరానికి చెందిన కొప్పుల దుర్గయ్య కాలం చేయడంతో వారి కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు దుర్గయ్య భార్య కోటేశ్వరమ్మకి ఆసరాగా నిలిచేందుకు అధికారులు, నాయకులు తక్షణమే స్పందించారు. గతంలో దుర్గయ్య కి వస్తున్న పెన్షన్‌ను ఆయన మరణంతరం భార్య కోటేశ్వరమ్మకి విడో (వితంతు) పెన్షన్‌గా మార్పు చేసి, కొత్తగా 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ మంజూరు పత్రాన్ని మరియు పెన్షన్ నగదును స్థానిక నాయకులు, అధికారులు కలసి వారికి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ --- "కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుంది." అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు త్వరితగతిన అందేలా చూడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధాన ధ్యేయం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి.నరసాపురం మండలం ఏపీ గుంట పంచాయతీకి చెందిన కూటమి నాయకులు కార్యకర్తలతో పాటు స్థానిక అధికారులు విశేషంగా పాల్గొన్నారు. అలాగే సమయానికి పెన్షన్ అందించి తమ కుటుంబానికి కొండంత అండగా నిలిచినందుకు కొప్పుల కోటేశ్వరమ్మ మరియు వారి కుటుంబ సభ్యులు కూటమి నాయకులకు, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## స్వరాజ్యం నా జన్మ హక్కు" అని నినదించిన బాల గంగాధర్ తిలక్

బాపట్ల : ఆగస్టు 1 ( ప్రజా వీక్షణం )

స్వాతంత్ర్య సమర యోధులు బాల గంగాధర్ తిలక్ " స్వరాజ్యం నా జన్మ హక్కు " అని నినదించారని ప్రముఖ సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని తెలియజేశారు. లోకమాన్య బాల గంగాధర్ తిలక్ వర్ధంతి సందర్భంగా శనివారం బాపట్ల పట్టణంలోని భావన్నారాయణ స్వామి ఆలయం పక్క వీధిలో రజని బాల గంగాధర్ తిలక్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బాల గంగాధర్ తిలక్ భారత స్వాతంత్ర్య సమరంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. అలాంటి వ్యక్తిని తలచుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.



## వరద ప్రభావిత గ్రామాల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పర్యటన






### బోటులో వెళ్లి పరిశీలన, టార్పాలిన్ల పంపిణీ

వేలేరుపాడు, ఆగస్టు 1:(ప్రజా వీక్షణం)

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలోని వరద ప్రభావిత గ్రామాల్లో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు శనివారం పర్యటించారు. రుద్రమకోట, రేపాకగొమ్ము గ్రామాల్లో ఆయన బోటులో ప్రయాణించి, ముంపునకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. వరద నీటిలో చిక్కుకున్న ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాత్కాలిక పునరావాసం కోసం అవసరమైన టార్పాలిన్లను ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వరద తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించా రు. లోతట్టు ప్రాంతాల ప్రజలు గ్రానాలను ఖాళీ చేసి, ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు సురక్షితంగా తరలివెళ్లాలని కోరారు. ప్రాణనష్టం జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సూచించే భద్రతా చర్యలను తూచా తప్పకుండా పాటిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో వేలేరుపాడు మండల కూటమి నాయకులు ఒలేటి బాలకృష్ణ, అమరవరపు అశోక్, మేచినేని సంజయ్, శివరాం, చాపర్ల శ్రీను, బత్తుల ముత్యా లు, బేతి శ్రీను, పోసి, సత్తిబాబు, గోపి పెంటారావు, ఎస్కె సలీం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

GENERAL NEWS
4
02 ఆదివారం ఆగస్టు 2026
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

# ఈ నెల 4న ఏపీ నిట్ 8వ స్నాతకోత్సవం









## 2022-26 బ్యాచ్ బీటెక్ విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం

## ఏపీ నిట్ డీన్ అకడమిక్ డాక్టర్ ఎన్.జయరామ్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 1 (ప్రజా వీక్షణం)**

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) 8వ స్నాతకోత్సవానికి ముస్తాబైంది. ప్రాంగణంలోని రవీంద్ర కళాభారతి ఆడిటోరియంలో ఈ నెల 4న మధ్యాహ్నం 3 గంటల నుంచి నిర్వహించే ఈ వేడుకకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఏపీ నిట్ డీన్ అకడమిక్ డాక్టర్ ఎన్.జయరామ్ పర్యవేక్షణలో అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. ఈ విద్యా సంస్థను 2015లో ఏర్పాటు చేయగా ఇప్పటి వరకు నాలుగేళ్ళ ఇంజినీరింగ్ బీటెక్ కోర్సును ఎనిమిది బ్యాచ్ ల విద్యార్థులు పూర్తి చేసుకున్నారు. ప్రస్తుతం 2022-26 బ్యాచ్ కు చెందిన 664 (బాలురు 492, బాలికలు 152) మంది విద్యార్థులకు డిగ్రీలు (పట్టాలు) ప్రదానం చేయనున్నారు. వీరితోపాటు పిహెచ్డి పూర్తి చేసిన 53 మంది పరిశోధక విద్యార్థులకు (బాలురు 41, బాలికలు 12) డాక్టరేట్ పట్టాలను అందజేయనున్నారు. సంస్థలో మొత్తం 8 కోర్సులను నిర్వహిస్తుండగా ఆయా కోర్సుల్లో అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన ఒక్కొక్క విద్యార్థి చొప్పున మొత్తం 8 మంది విద్యార్థులకు, బ్యాచ్ వారీగా అద్భుత ప్రతిభ కనబరిచిన ఓ విద్యార్థికి ఇనిస్టిట్యూట్ తరుపున బంగారు పతకాన్ని ప్రధానం చేయనున్నారు.

**ముఖ్య అతిథులు వీరే**

ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు అధ్యక్షతన నిర్వహించే ఈ పండుగకు ముఖ్య అతిథిగా ఐ లాబ్స్ గ్రూప్ చైర్మన్ చింతలపాటి శ్రీనివాసరాజు, గౌరవ అతిథిగా ఐఐటి తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ కలిదిండి ఎన్ సత్యనారాయణ హాజరుకానున్నారు. ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు ఇనిస్టిట్యూ ట్ ప్రోగ్రస్ రిపోర్టు (సంస్థ ప్రగతి నివేదిక)ను అందజేయను న్నారు. ఈ వేడుకలో ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, సెనేట్ సభ్యులు కూడా పాల్గొననున్నారు. ఈ స్నాతకోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లును ఏపీ నిట్ డీన్ అకడమిక్, డాక్టర్ ఎన్.జయరామ్ పర్యవేక్షిస్తున్నారు. వీరికి అసోసియేట్ డీన్లు డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ ఏ.కృష్ణ చైతన్య, డాక్టర్ జె.కృష్ణమూర్తి సహకారం అందిస్తున్నారు.

**వీరికే...బంగారు పతకాలు**

కోర్సుల వారీగా అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించి, బంగారు పతకాలను అందుకోనున్న విద్యార్థుల వివరాలిలా ఉన్నాయి. బయో టెక్నాలజీ ఇంజినీరింగ్ నుంచి ఊర్వశి పాల్ 8.78 గ్రేడ్ పాయింట్లు, కెమికల్ ఇంజనీరింగ్ నుంచి ఖండాల చంద్రశేఖర్ 9.20 గ్రేడ్ పాయింట్లు, సివిల్ ఇంజనీరింగ్ నుంచి ఉజ్వల పాండే 9.56 గ్రేడ్ పాయింట్లు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ నుంచి కలిదిండి శ్రీధర్ వర్మ 9.65 గ్రేడ్ పాయింట్లు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ నుంచి విపుల్ యాదవ్ 9.53 గ్రేడ్ పాయింట్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ నుంచి సమయమంతుల అవ్యక్త 9.73 గ్రేడ్ పాయింట్లు, మెకానికల్ ఇంజనీరింగ్ నుంచి కొత్తూరు సుభాష్ 9.41 గ్రేడ్ పాయింట్లు, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ నుంచి తంగుడి తేజా మణిదీప్ 9.38 గ్రేడ్ పాయింట్లు సాధించారు. వీరందరు బంగారు పతకాలను అందుకొనున్నారు. బ్యాచ్ లో అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థిని సమయమంతుల అవ్యక్త ఇనిస్టిట్యూట్ తరుపున, కోర్సు వారీగానూ రెండు బంగారు పతాకాలను అందుకోనుండటం విశేషం.

# టీడీపీ నాయకులు శీలం వెంకటేశ్వర రావు ఆదేశాల మేరకు వీరభద్రవరంలో ఉత్సాహంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం

**టి.నర్సాపురం ఆగస్టు 1 (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలం వెలగపాడు పంచాయతీ పరిధిలోని వీరభద్రవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు శీలం వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు, లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఘనంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన టీడీపీ యువ నాయకులు, మల్లుకుంట సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్ మరియు గ్రామ కమిటీ ప్రెసిడెంట్ జోనుబోయిన వెంకటేశ్వరరావు (భాషా) స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సంక్షేమ పంపిణీ కార్యక్రమంలో శీలం సూరిబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ చింతపల్లి నాగు, పదిలం శ్రీను, సర్పంచ్ నైనారపు జలపాలు, టి.నర్సాపురం మండలం తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ యర్రగొర్ల సుబ్బారావు అలాగే సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మెట్టగూడెంలో ఘనంగా నూతన పింఛన్ల అందజేత

### కూటమి ప్రభుత్వం లో అంబరాన్నంటిన సంక్షేమ సంబరాలు

### కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, కూటమి నాయకురాలు వంకా కాంచనమాల!

**బుట్టాయిగూడెం ఆగస్టు 1 (ప్రజా వీక్షణం)**

కూటమి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువవుతున్నాయి. ఇందులో భాగంగానే బుట్టాయిగూడెం మండలంలోని కోట నాగవరం పంచాయతీ పరిధిలోని మెట్టగూడెం గ్రామంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, కూటమి నాయకురాలు వంకా కాంచనమాల ముఖ్య అతిథిగా విచ్చేసి, గ్రామస్తులకు నూతన పింఛన్లను స్వయంగా అందజేశారు. ఎన్నికల హామీల మేరకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఆలస్యం లేకుండా సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా బీజేపీ నాయుకురాలు వంకా కాంచనమాల తెలిపారు. తమ గ్రామానికి విచ్చేసి కొత్త పింఛన్లు మంజూరు చేయించిన కూటమి నాయకురాలు వంకా కాంచనమాలకు మెట్టగూడెం గ్రామ ప్రజలు, లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమ విజయవంతానికి సహకరించారు.



# భోగాపురం విమానాశ్రయం ప్రారంభం: రిబ్బన్ కత్తిరించి జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ!






## చరిత్ర సృష్టించిన భోగాపురం.. కనుల పండువగా వేడుక

**భోగాపురం, ఆగస్టు 1 (ప్రజా వీక్షణం):**

విశాఖపట్నం సమీపంలోని భోగాపురంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ వేడుక ఆగస్టు 1వ తేదీన శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల సాకారమైన ఈ చరిత్రాత్మక ఘట్టాన్ని తిలకించడానికి వేలాదిగా ప్రజలు, అభిమానులు తరలివచ్చారు. సభా ప్రాంగణమంతా పండగ వాతావరణాన్ని తలపించింది. ఈ మహా వేడుకకు ప్రధాన అతిథిగా విచ్చేసిన దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా రిబ్బన్ కత్తిరించి, జ్యోతి ప్రజ్వలన చేసి విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా పాల్గొన్నారు. అలాగే వేదికపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పలువురు కేంద్ర కేబినెట్ మంత్రులు మరియు జీఎంఆర్ గ్రూప్ ఛైర్మన్ జి.ఎమ్. రావు తదితరులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ కనిపించారు. ఈ దృశ్యాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రముఖ నాయకులు ఉత్తరాంధ్ర ప్రజలను ఉద్దేశించి ఉత్సాహభరితంగా ప్రసంగించారు. ఈ విమానాశ్రయం కేవలం రవాణా కేంద్రం మాత్రమే కాదని, ఈ ప్రాంత ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే శక్తివంతమైన సాధనమని నేతలు అభివర్ణించారు. అంతేకాకుండా ఈ భోగాపురం ఎయిర్‌పోర్టు రాకతో విశాఖ-శ్రీకాకుళం పారిశ్రామిక కారిడార్ వేగంగా అభివృద్ధి చెందుతుందని, విదేశీ పెట్టుబడులు వెల్లువెత్తుతాయని వక్తలు స్పష్టం చేశారు. ఏవియేషన్, లాజిస్టిక్స్, పర్యాటక మరియు ఆతిథ్య రంగాలలో వేలాది మంది స్థానిక యువతకు నూతన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భరోసా ఇచ్చింది. ఉత్తరాంధ్ర ప్రాంతం ఇకపై గ్లోబల్ మ్యాప్‌లో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకుంటుందని, ఈ ఘనత సాధించిన



నాయకులకు ప్రజలు హర్షధ్వానాలతో కృతజ్ఞతలు తెలిపారు.

# నరాలశెట్టి ప్రకాష్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తిరువీధుల శంకర ప్రసాద్

**బాపట్ల : ఆగస్టు 1 ( ప్రజా వీక్షణం )**

శనివారం బాపట్ల పట్టణంలోని నరాలశెట్టివారిపాలెంలో మాజీ బాపట్ల మునిసిపల్ చైర్మెన్,అర్బన్ బ్యాంకు మాజీ వైస్ చైర్మెన్ నరాలశెట్టి ప్రకాష్ రావు జన్మదిన సందర్బంగా టీడీపీ రాష్ట్ర నాయకులు,జాతీయ యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ మరియు మల్లికార్జున రెడ్డి లు శాలువా,పుష్ప గుచ్ఛంతో సన్మానించి,అమ్మ వారి చిత్ర పటాన్ని బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా నరాలశెట్టి ప్రకాష్ రావు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.



# 5న మండల కేంద్రంలో సర్వసభ సమావేశం..

**దేవరకద్ర ఆగస్టు 1 ప్రజా వీక్షణం**

మండల కేంద్రంలో ఈ నెల 5న ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, పాల్గొంటారని ఆయన తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు వివిధ శాఖలకు చెందిన అధికారులు తప్పక ఈ సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

# ఇంటింటికి వెళ్ళి అర్హులకు పెన్షన్ లను పంపిణీ చేసిన పల్లం సరోజినీ

బాపట్ల : ఆగస్టు 1 ( ప్రజా వీక్షణం )

బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం కేబి పాలెం గ్రామంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశానుసారం శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఇచ్చిన మాట ప్రకారం ఈ రెండు సంవత్సరాలు సంక్షేమ పథకాలు ఎక్కడ ఆగకుండా అనుకున్న దానికన్నా ఒకరోజు ముందుగానే పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు.అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా ముందుకు తీసుకు వెళ్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఒకప్పుడు రాష్ట్రానికి రాజధాని లేదు ఇప్పుడు ఏకైక రాజధాని అమరావతి అని,ఒకప్పుడు గుంతల రోడ్లు ఇప్పుడు ఎక్కడ చూసినా మెరుగైన రోడ్లు ఉన్నాయని,తల్లికి వందనం గతంలో ఇంటిలో ఒక్కరికి ఇప్పుడైతే ఎంతమంది బిడ్డలు ఉన్న అందరికీ మాట తప్పని ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది నారా చంద్రబాబు నాయుడు మాత్రమే అని తెలిపారు.అదేవిధంగా బాపట్ల నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో,వార్డుల్లో రోడ్ల నిర్మాణాలు,స్కూల్ బిల్డింగు నిర్మాణాల పనులు వేగవంతం చేయడం ఇలా బాపట్లను అభివృద్ధి పరుస్తున్న నరేంద్ర వర్మ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఈరోజు పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పల్లం జీవన్,బూత్ ఇంచార్జ్ మార్పు ప్రతాప్,మండల తెలుగు యువత అధ్యక్షుడు మార్పు ఆనంద్,కేఎస్ఎస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు.



# భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

## అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన వలవల మల్లికార్జునరావు (బాబ్జి)

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 1 (ప్రజా వీక్షణం)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి గజపతినగరం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తరలి వస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టిన ఏర్పాట్లను గజపతినగరం నియోజకవర్గ పరిశీలకులు, తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) పరిశీలించారు. భోగాపురం విమానాశ్రయానికి బయలుదేరిన అన్ని బస్సులలో ప్రయాణిస్తున్న కార్యకర్తలు, ప్రజలకు అల్పాహారం, తాగునీటి సీసాలు, మధ్యాహ్న భోజనం అందించే ఏర్పాట్లను అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన సమీక్షించటంతో పాటు ప్రతి ఒక్కరికీ సకాలంలో ఆహారం, తాగునీరు అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ రాష్ట్రానికి గర్వకారణమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం ఉత్తరాంధ్ర కే తలమానకంగా నిలుస్తుందని ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి తరలిరావటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించి సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# అదుపుతప్పి పొట్టు లారీ బోల్తా..

దేవరకద్ర ఆగస్టు 1 ప్రజా విక్షణం

అదుపు తప్పి ఒక పొట్టు లారీ బోల్తా పడిన సంఘటన మండల కేంద్రంలోని పెద్ద పూల వద్ద శనివారం జరిగిందని పోలీసులు తెలిపారు. పాలమూరు నుంచి మరికల్ వైపు వెళ్తున్న పొట్టు లారీ పెద్ద పూల వద్ద అదుపుతప్పి బోల్తా పడడంతో లారీ డ్రైవర్ కు గాయాలు పోలీసులు తెలిపారు. గాయపడిన లారీ డ్రైవర్ను చికిత్స నిమి జిల్లా ఆసుపత్రికి తరలించారు. జెసిబి ద్వారా లారీని పక్కకు తీశారు.



# కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత

చీరాల : ఆగస్టు 1 ( ప్రజా వీక్షణం )

కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బాపట్ల జిల్లా చీరాల మండలం పేరాల లోని ఒంగోలు పాకల ప్రత్యేక పురపాలక ప్రాథమిక పాఠశాలలోని ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు గల 60 మంది విద్యార్థులకు పలకలు,బలపాలు ,పుస్తకాలు,పెన్నులు, పెన్సిల్స్,ఎరైసర్స్,షార్ప్నర్స్ ను ఫౌండేషన్ చైర్మన్ ఆకురాతి వెంకట అశ్విని అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వెంకట అశ్విని మాట్లాడుతూ... విద్యార్థులు చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చీరాల కో-ఆర్డినేటర్ మలిపెద్ది వీరబాబు,చీరాల వాలంటీర్స్ అజయ్,అయ్యప్ప,మరియు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# తిరుమలదేవిపేటలో ఘనంగా పింఛన్ల పంపిణీ..

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎంసీ డైరెక్టర్ జట్ల సత్యనారాయణ

తిరుమలదేవిపేట ఆగస్టు 1 (ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం తిరుమలదేవిపేట గ్రామంలో కూటమి ప్రభుత్వం తరపున పింఛన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా మరియు విజయవంతంగా నిర్వహించబడింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు పింఛన్లు ఎంతో పారదర్శకంగా అందజేశారు.ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ జట్ల సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేసి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.అలాగే ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన పలువురు ప్రముఖ నాయకులు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి పుల్లారావు, తోట సత్యనారాయణ, తోట రామకృష్ణ, పారెపల్లి మోహన్, వసంతవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామానికి చెందిన పలువురు కూటమి కార్యకర్తలు మరియు అభిమానులు ఈ కార్యక్రమంలో చొరవ తీసుకొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.తిరుమలదేవిపేట గ్రామంలో పండగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం పట్ల లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# నందిగామలో వైస్సార్సీపీ నాయకుల ఘన సన్మానం...

## మండల యూత్ అధ్యక్షులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జగన్మోహనరావు

నందిగామ, ఆగస్టు 01 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని వైస్సార్సీపీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన యువజన నాయకులకు ఘన స్వాగతం లభించింది. కంచికచర్ల, వీరులపాడు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన యూత్ అధ్యక్షులుగా ఎన్నికైన షేక్ ఫయాజ్ మరియు వేమవరపు పురుషోత్తం లు మర్యాదపూర్వకంగా మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావును ఆయన కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇరువురు మండల యూత్ అధ్యక్షులను డాక్టర్ జగన్మోహనరావు శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, గ్రామస్థాయిలో యువతను సమాయత్తం చేస్తూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని వారికి దిశానిర్దేశం చేశారు. యువత పార్టీకి వెన్నెముక లాంటివారని, అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.




# నందిగామలో కలకవరం రేపుతున్న వస్త్ర నాణ్యత వివాదం!

## 'హరే రామ్ కలకత్తా బట్టలు' నాణ్యతపై వినియోగదారుల తీవ్ర అసంతృప్తి

నందిగామ, ఆగస్టు 01 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని హరే రామ్ కలకత్తా వస్త్ర దుకాణంలో విక్రయిస్తున్న బట్టల నాణ్యతపై కొందరు వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు చేసిన వస్త్రాలు ఆశించిన నాణ్యతలో లేవని, ధరకు తగిన విలువ దక్కలేదని వారు ఆరోపిస్తున్నారు.వస్త్రాలు కొనుగోలు చేసే ముందు నాణ్యత ధర బిల్లు, మార్పిడి నిబంధనలను పూర్తిగా పరిశీలించి కొనుగోలు చేయాలని వినియోగదారులు సూచిస్తున్నారు. తమకు అన్యాయం జరిగిందని భావించే వారు సంబంధిత బిల్లులు, ఇతర ఆధారాలతో వినియోగదారుల సంరక్షణ శాఖ లేదా సంబంధిత అధికారులను ఆశ్రయించాలని కోరుతున్నారు.ఈ ఆరోపణలపై సంబంధిత దుకాణం యాజమాన్యం స్పందన తెలియాల్సి ఉంది.




# మొక్కలను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్

దేవరకద్ర ఆగస్టు 1 ప్రజా వీక్షణం

నియోజకవర్గం పరిధిలో కౌకుంట్ల మండల కేంద్రంలో శనివారం ప్రతి ఇంటికి మొక్కలను గ్రామ సర్పంచ్ ఉల్లి నరేష్ కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉల్లి నరేష్ కుమార్ మాట్లాడుతూ మొక్కలు నాటడం మాత్రమే కాదు వాటిని సంరక్షించడం కూడా మనందరి బాధ్యత ప్రతి కుటుంబం ఒక మొక్కను పెంచితే మన గ్రామం పచ్చదన ంతో భావి తరాలకు స్వచ్ఛమైన వాతావర ణాన్ని అందిస్తుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు పంచాయతీ కార్యదర్శి బుచ్చన్న , ఉప సర్పంచ్ లక్ష్మీకాంత్ రావు , వార్డు సభ్యులు ఉప్పరి గోవిందమ్మ కోడి సురేందర్ శాంతం గారి రవీందర్ రెడ్డి, కావలి లక్ష్మణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా...

## ...జంగారెడ్డిగూడెంలో అట్టహాసంగా "ఎన్.టి.ఆర్ భరోసా" పింఛన్ల పంపిణీ!

## తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో వార్డుల వారీగా ఉత్సాహంగా సాగిన కార్యక్రమం

జంగారెడ్డిగూడెం ఆగస్టు 1(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మరియు సంక్షేమ ధ్యేయానికి అనుగుణంగా, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "ఎన్.టి.ఆర్ భరోసా" పింఛన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. అలాగే కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండ్రేడ్డి కిషోర్ నేతృత్వం వహించారు. ఉదయం నుంచే స్వయంగా గడప గడపకు వెళ్లి, లబ్ధిదారుల ఆప్యాయతల మధ్య పింఛన్లు పంపిణీ చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

## ముఖేష్ గౌడ్ కుమారుడు విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న చందు గౌడ్..

దేవరకద్ర ఆగస్టు 1 ప్రజా విక్షణం



దేవరకద్ర మండల యువజన కాంగ్రెస్ నాయకులు చందు గౌడ్ అతని జన్మదిన వేడుకలను శనివారము హైదరాబాదు లోని జూబ్లీహిల్స్ లో మాజీ మంత్రి దివంగత ముఖేష్ గౌడ్ కుమారుడు విక్రం గౌడ్, మరియు ఎఐసిసి ఆల్ ఇండియా ఓబిసి కన్వీనర్ అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వీరి మధ్య తాను జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉన్నది అని చందు గౌడ్ అన్నారు. జన్మదిన సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు.

## పింఛన్ల పంపిణీతో ప్రజలతో మమేకమవ్వాలి

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

-- ప్రతి నెల ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల సమస్యలు తెలుసుకోవాలి

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 1 (ప్రజా వీక్షణం)

పింఛన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తూ ప్రజలతో మమేకమవటంతోపాటు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని కూటమి నాయకులకు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు.స్థానిక 4వ వార్డు అమ్మ కల్యాణ మండపం వద్ద ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు నెలకు రూ.4 వేలు సామాజిక పింఛన్లను ప్రతి నెల 1వ తేదీన నేరుగా ఇంటికే వెళ్లి అందజేస్తోందని తెలిపారు. ప్రభుత్వ సిబ్బందితో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు, ఇతర సంక్షేమ సేవలు అందిస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిత్యం ప్రజలతో సంబంధాలు కొనసాగించడం వల్ల కుటుంబాలతో ఆత్మీయ అనుబంధం ఏర్పడుతుందన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. దేశంలో రూ.4,000 సామాజిక పెన్షన్ అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## తుర్లపాడు ఘటనలో గాయపడిన టీడీపీ నేతల పరామర్శ

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ, ఆగస్టు 01 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామంలో ఇటీవల జరిగిన ఘటనలో గాయపడి, విజయవాడలోని ఆంధ్ర హాస్పిటల్ సన్‌రైజ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న టీడీపీ నేతలను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శించారు.నందిగామ నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, కూటమి నేతలతో కలిసి ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యే.. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా బాధితులు ఆదిమూలం అప్పారావు, పొల్ల పుల్లారావు, దాసరి చిన్న ప్రభు, దాసరి అశోక్ తదితరులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంలో ఎటువంటి లోటు లేకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.



## అభివృద్ధికి చిరునామా.. సంక్షేమానికి ప్రతిరూపం.. మాజీ మంత్రి పైడికొండల






### బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 1

(ప్రజా వీక్షణం)

మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాల రావు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేశారని బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి కొనియాడారు. భారతీయ జనతా పార్టీ, మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వర్గీయ రాష్ట్ర మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ఆరవ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక హౌసింగ్ బోర్డు సెంటర్ వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం మాణిక్యాల ఓరావు చేసిన కృషి వెలకట్టలేనిదని తెలిపారు. అయోధ్య రామాలయ ప్రాంగణంలో ఉన్న అక్రమ కట్టడాన్ని తొలగించేందుకు 1992 బిజెపి అనుబంధ సంస్థలు ఇచ్చిన పిలుపు మేరకు తన భార్యాపిల్లలను అత్తవారింట్లో అప్పగించి చెప్పులు కూడా ధరించకుండా అయోధ్య వెళ్లిన మాణిక్యాలరావుదేనని, ఆయన లేని లోటు తీరనిదని వివరించారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సింధు పైడికొండల మాట్లాడుతూ తమ తండ్రి మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ఆశయాల సాధనకు సమైక్యంగా కృషి చేస్తామన్నారు. ఆయన బాటలో ప్రజా సంక్షేమం కోసం పాటుపడతామని వివరించారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు పైడిపల్లి మాణిక్యాల రావు అని కితాబిచ్చారు. జాతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఎన్ ఐ టి ) సాధన కోసం ఆయన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా త్యజించేందుకు సిద్ధపడిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన జీవించి ఉంటే తాడేపల్లిగూడెం నియోజకవర్గశీ మరింత అభివృద్ధి చెందేదని వివరించారు. ముందుగా పైడికొండల మాణిక్యాలరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోట రాంబాబు, కంచుమర్తి నాగేశ్వరరావు, గట్టిశీ మాణిక్యాలరావు, దువ్వ శ్రీను,చిట్యాల రాంబాబు, ముప్పిడి సురేష్ రెడ్డి, పాటే నాగేశ్వర రావు, మానవతా అధ్యక్షులు కర్రి రాజారావు, చేకూరి బంగారాజు, ప్రొఫెసర్ నవీన్ గట్టిం, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కూచి ఉమాదేవి ,పట్టణ అధ్యక్షురాలు గోకా మహాలక్ష్మి,యువమోర్చ జిల్లా కార్యదర్శి మానేపల్లి భార్గవ్, పట్టణ అధ్యక్షులు కంచర్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లాలో గోదావరి వరద ఉధృతి :





### ముంపు ప్రాంతాల్లో స్వయంగా పర్యటించిన ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్

వేలేరుపాడు ఆగస్టు 1(ప్రజా వీక్షణం)

గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోంది. ఇందులో భాగంగా ఆగష్టు 1వ తేదీన శనివారం నాడు ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలోని రేపాకగుమ్ము, రుద్రమ కోట, తాటికూరుగుమ్ము, కన్నయ్యగుంట, గొల్లపల్లి గ్రామాల్లో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులతో కలిసి పర్యటించారు.అలాగె అధికారులు నాటు పడవల ద్వారా నేరుగా ముంపు ప్రాంతాలను పరిశీలించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. నీట మునిగిన ప్రాంతాల్లో ప్రజల ఇబ్బందిని తెలుసుకుంటూ సహాయక చర్యలను వేగవంతం చేశారు.అంతేకాకుండా ప్రజల ప్రాణ భద్రతే మొదటి ప్రాధాన్యత అని, ప్రజలందరూ అధికారుల సూచనలను పాటించి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. వరద తగ్గుముఖం పట్టే వరకు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ సూచించింది.

## ఆలయ ఈవో ఆర్.వి. చందన పర్యవేక్షణలో గోకుల తిరుమల పారిజాతగిరిలో వైభవంగా శ్రీవారి గిరిప్రదక్షిణ...

### భక్తులతో మార్మోగిన ఏడుకొండలు!

జంగారెడ్డిగూడెం ఆగష్టు 1(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోని ప్రసిద్ధ గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శనివారం స్వామివారి సేవలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీ స్వామివారికి ఎంతో ప్రీతికరమైన శనివారం కావడంతో ఉదయం వేకువ జామున 4:30 గంటలకు సుప్రభాత సేవ, తోమాల సేవ, ఆరాధన, బాలభోగ నివేదన, తీర్థప్రసాద గోష్ఠి నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ప్రత్యేక అలంకరణలో సర్వదర్శనం, అష్టోత్తర పూజలు జరిపించారు.ఉదయం 6:00 గంటల నుండి గార్డెన్‌లో గిరిప్రదక్షిణ ప్రారంభమైంది. మొదటి మార్గంలో భూవరాహ స్వామి దర్శనం అనంతరం, భక్తులు కంకణ ధారణతో కాలినడకన ఏడుకొండలను చుట్టూ ప్రదక్షిణ చేశారు. ఈ సందర్భంగా భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మరియు గిరిప్రదక్షిణ మార్గాలు మార్మోగాయి. జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో, అసిస్టెంట్ కమిషనర్ ఆర్.వి. చందన మరియు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అల్లూరి రామకృష్ణ, సభ్యులు కొప్పుల నాగసురేంద్ర, మడ్డి ప్రసాద్, దండు భవాని తదితరులు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు .దాతల సహకారంతో భక్తుల సౌకర్యా ర్థం ఉచిత అన్నదానం నిర్వహించారు. ఈరోజు అన్నదాన దాతలుగా అకంపేటకు చెందిన కె. రామశేషయ్య,




రమాదేవి దంపతులు మరియు జంగారెడ్డిగూడెంకు చెందిన మూతిన వీర్రాజు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు శ్రీస్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలతో సత్కరించి వేద ఆశీస్సులు అందజేశారు.ఈ పూజా కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ అబ్బీన దత్తాత్రేయ, గొట్టుముక్కల భాస్కరాజు, రెడ్డి రాంగప్రసాద్, దండు ధనరాజు తదితరులు పాల్గొన్నారు. పూజా టిక్కెట్లు, ప్రసాదాలు, విరాళాలు మరియు అన్నదాన విరాళాల ద్వారా నేడు ఆలయానికి మొత్తం రూ. 1,39,900/- ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఆర్.వి. చందన తెలిపారు.

# గోదావరి వరదలు: ఏలూరు జిల్లాలో అధికారుల హైఅలర్ట్ !





## “ఎవరికీ ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదు” - కలెక్టర్ వెట్రిసెల్వి మరియు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ఏలూరు/వేలేరుపాడు, ఆగష్టు 1:(ప్రజా వీక్షణం)

గోదావరి వరదల ఉద్ధృతికి ఏలూరు జిల్లాలోని ముంపు ప్రాంతాలు అప్రమత్తమయ్యాయి. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో వరద పరిస్థితిపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శనివారం వేలేరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోదావరి వరదల కారణంగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని 28 గ్రామాలు, వాటిలోని 8,492 మంది ప్రజలపై ప్రభావం పడిందని కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. ముంపు గ్రామాల ప్రజలందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న వారిని వెంటనే వరద పునరావాస కేంద్రాలకు చేర్చి భోజన, వసతి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఇప్పటికే కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఒక్కో పునరావాస కేంద్రం చొప్పున ఏర్పాటు చేయగా, ఇప్పటివరకు 44 కుటుంబాలను అక్కడికి తరలించారు .ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా కేంద్ర విపత్తు నివారణ దళానికి చెందిన 25 మంది సభ్యుల బృందాన్ని వేలేరుపాడు మండలానికి, రాష్ట్ర విపత్తు నివారణ దళానికి చెందిన మరో 25 మంది సభ్యుల బృందాన్ని కుక్కునూరుకు పంపినట్లు కలెక్టర్ తెలిపారు. సహాయక కార్యక్రమాల నిమిత్తం 15 బోట్లు, 2 లాంచీలు, గజ ఈతగాళ్లను పూర్తి సిద్ధంగా ఉంచామ న్నారు. వరద బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని అది, కారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాలలో వరద బాధితులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన, రుచికరమైన భోజనం మరియు రక్షిత తాగునీరు అందించాలని స్పష్టం చేశారు. అలాగే పునరావాస కేంద్రాలలో పారిశుద్ధ్యం లోపించకుం డా చూస్తూ, దోమలు, అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పునరావాస కేంద్రాలు, ముంపు గ్రామాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, గర్భిణీలను దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, వయోవృద్ధులు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని ఆదేశించారు. వైద్య కేంద్రాలలో మలేరియా, టైఫాయిడ్, డయేరియా, పాము కాటు నివారణ మందులను సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖను అప్రమత్తం చేశారు. వరద ముంపు పూర్తిగా తొలగే వరకు అధికారులు సహాయక విధులను సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ తేల్చిచెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎం.వి. రమణ, డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి, డీఎంహెచ్‌ఓ డా. శోభ, తహసీల్దార్ ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పీడీఎస్ బియ్యం రవాణాపై రెవెన్యూ అధికారుల దాడి

## 600 కిలోల బియ్యం స్వాధీనం

## ఆటో సీజ్, డ్రైవర్‌పై కేసు నమోదు

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 1 (ప్రజా వీక్షణం)

ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని 27వ వార్డులో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఆటోలో తరలిస్తున్న సుమారు 600 కిలోల పీడీఎస్ బియ్యాన్ని శనివారం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బియ్యం అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం అందడంతో తహసిల్దార్ సునీల్ కుమార్ రెవెన్యూ అధికారులను పంపించారు. వారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాన్ని తనిఖీ చేశారు. తనిఖీల్లో ప్రభుత్వ ప్రజా పంపిణీ కోసం కేటాయించిన బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సంబంధిత ఆటోను సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని ప్రభుత్వ ఎం.ఎల్.ఎస్. పాయింట్‌కు తరలించి భద్రపరిచారు. ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని అతనిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద కేసు నమోదు చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి బియ్యం ఎక్కడి నుంచి సేకరించారు, ఎక్కడికి తరలిస్తున్నారు, దీని వెనుక ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం లేదా రవాణా చేయడం చట్టవిరుద్ధమని అధికారులు హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ దాడుల్లో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకట్, గ్రామ రెవెన్యూ అధికారి లలితతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలి

## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 1 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం తాపీ, వడ్రంగి, రాడ్ బైండింగ్, సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ నెలవారీ సమావేశాన్ని అధ్యక్షులు పడాల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పశ్చిమ గోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ప్రధాన ఉద్దేశం పని సమయంలో ప్రమాదాలకు గురైన కార్మికులను, గాయపడిన వారిని, శాశ్వత అంగవైకల్యం చెందిన వారిని, ప్రమాద మరణాలు సంభవించిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవడమేనని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం ప్రమాద బీమా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సంక్షేమ బోర్డు ద్వారా అమలులో ఉన్న పురుడు కానుక, పెళ్లి కానుక, సహజ మరణ సహాయం, మట్టి ఖర్చుల సహాయం వంటి సంక్షేమ పథకాల గురించి కార్మికులకు వివరించారు. అర్హులైన ప్రతి కార్మికుడు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి భవన నిర్మాణ కార్మికుడు సంక్షేమ బోర్డు గుర్తింపు కార్డు తప్పనిసరిగా పొందాలని పిలుపునిచ్చారు. అనంతరం యూనియన్ తరఫున ప్రమాదంలో గాయపడిన కార్మికులకు రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పంతం రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు అంకం భాస్కరరావు, కోశాధికారి మాదు శ్రీనివాస్, సీనియర్ నాయకులు రౌతు శ్రీనివాస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. జేమ్స్, సహాయ కార్యదర్శి అత్తిలి బాబి, ఎర్ర వెంకటేశ్వరరావు, నాయకులు బయిశెట్టి మాధవ, వానపల్లి కొండయ్య, నీలం కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సంక్షేమానికి సమాజం తోడ్పాటు అందించాలి

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 1

(ప్రజా వీక్షణం)



దివ్యాంగుల సంక్షేమానికి సమాజం తోడ్పాటు అందించాలని, ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే తన సొంత నిధులతో దివ్యాంగులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రస్తుతం 57 మంది వికలాంగులకు ప్రతి నెలా పెన్షన్ అందజేస్తుండగా, అందులో 34 మందికి తానే వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం చేస్తున్నానని చెప్పారు. మిగిలిన లబ్ధిదారులకు పాలూరి వెంకటేశ్వరరావు, స్వరాజ్యలక్ష్మి, గొర్రెల శ్రీధర్, దువ్వా శీను, బొడ్డు సాయిబాబా, కేతిరెడ్డి రాంబాబు, యు. శ్రీనివాస్, రూరల్ సీఐ పట్టాభి రామయ్య, వాడపల్లి సుబ్బరాజు, ఎంఆర్వో సునీల్ కుమార్, ఈతకోట తాతాజీ, పాలూరి భూపాల్, కొవ్వూరు లక్ష్మారెడ్డి, సిద్ధ వీర్రాజు, ఎలక్ట్రికల్ డీఈ నరసింహమూర్తి, గుంటుపల్లి రాంబాబు తదితరులు తమ వంతు సహాయం అందజేస్తున్నారని తెలిపారు. బదిలీ అయినప్పటికీ రూరల్ సీఐ పట్టాభి రామయ్య ఆర్థిక సహాయాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ అధికారులు కూడా దివ్యాంగుల సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఏటా పెన్షన్ల కోసం రూ 10 వేల కోట్లు వెచ్చిస్తోందని, సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు ఒక్కొక్కరు ఒక్కో నిరుపేదను ఆదుకుంటే ప్రభుత్వంపై భారం తగ్గడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలకు మరిన్ని నిధులు కేటాయించే అవకాశం ఉంటుందని చెప్పారు. తాను ఎవరినీ విరాళాలు ఇవ్వాలని కోరలేదని, ముందుగా తానే సహాయం చేయడంతో పలువురు స్వచ్ఛందంగా ముందుకొచ్చారని తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజల భాగస్వామ్యంతో జూనియర్ కళాశాల, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానం అభివృద్ధి, టౌన్ హాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు, అధికారులు, మిత్రులు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలు, హోదాలకు అతీతంగా అందరూ ఒక కుటుంబంలా కలిసి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తనకు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణలో సూపర్వైజర్ల పాత్ర కీలకం డీఎంహెచ్‌ఓ డా. అప్పయ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 01 (ప్రజా వీక్షణం న్యూస్)

హనుమకొండ కలెక్టరేట్‌లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీస ర్లు, హెల్త్ ఎక్స్‌టెన్షన్ అధికారులు, పబ్లిక్ హెల్త్ నర్సు లు, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్ష సమావేశం లో డీఎంహెచ్‌ఓ డా. అప్పయ్య సీజనల్ వ్యాధుల నియంత్రణ, వైద్య శిబిరాలు, టీబీ, మాతా–శిశు సంక్షేమం, అసంక్రమిత వ్యాధుల కార్యక్రమాల అమలును సమీక్షించారు. 30 ఏళ్లు పైబడిన వారందరికీ స్క్రీనింగ్ పూర్తి చేయాలని, బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయాలని సూచించారు. అదనపు డీఎంహెచ్‌ఓ డా. మదన్మోహన్‌రావు మాట్లా డుతూ 2026లో ఇప్పటి వరకు జిల్లాలో మలేరియా కేసులు నమోదు కాలేదని, డెంగ్యూ కేసులు గత ఏడాది 191తో పోలిస్తే ఈ ఏడాది 21కు తగ్గాయని తెలిపారు.




# ప్రభుత్వ భూములు కబ్జాలా..

## కాగజ్‌నగర్ ఎన్ జి ఓ కాలనీలో ఆరోపణలు....

## కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా

ఆగస్టు 01(ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని ఎన్జీవో కాలనీలో ప్రభుత్వ భూములు క్రమంగా ఆక్రమణలకు గురవుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. పల్లె ప్రకృతి వనం చుట్టూ నూతన గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమించి, వాటిపై అక్రమంగా హక్కులు పొందుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, ప్రభుత్వ భూములపై నిర్మించిన ఇళ్లకు ఇంటి నంబర్లు మంజూరు కావడంతో పాటు విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తున్నారని పేర్కొంటున్నారు. దీంతో ఆక్రమణలకు మరింత ప్రోత్సాహం లభిస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంత భూమి చేతులు మారుతూ విక్రయాలు కూడా జరుగుతున్నాయని ఆరోపిస్తు న్నారు. ప్రభుత్వ భూముల రక్షణ, ఆక్రమణల నివారణ బాధ్యత రెవెన్యూ, పంచాయతీ శాఖలపై ఉన్న నేపథ్యంలో ఈ ఆరోపణలపై సమగ్ర




విచారణ చేపట్టి, ప్రభుత్వ భూముల వివరాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూములపై నిర్మాణాలు, ఇంటి నంబర్ల మంజూరు, ఇతర అనుమతులు నిబంధనల ప్రకారమే జరిగాయా లేదా అనే అంశంపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ నితికా పంత్...

పెన్‌గంగ, ప్రాణహిత నదుల ఉధృతిపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా

వరద ఉధృతి తగ్గే వరకు రాకపోకలకు అనుమతి ఇవ్వొద్దు -- అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశం..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 01 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెన్‌గంగ, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిర్పూర్ (టి) పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉన్న వెంకట్రావుపేట వంతెన, పారిగాం ప్రాంతాలను, అలాగే కౌటాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నది ప్రవాహాన్ని పరిశీలించి అక్కడ చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పెన్‌గంగ, ప్రాణహిత నదుల ఉధృతి దృష్ట్యా జిల్లా పోలీస్ శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని రకాల ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రోప్‌లు, లైఫ్ బాయ్‌లు, లైఫ్ జాకెట్లు తదితర అత్యవసర రక్షణ సామగ్రిని అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. వరద ఉధృతి పూర్తిగా తగ్గిన తర్వాత మాత్రమే వాహనాలు, ప్రజల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే నదులు, వాగుల వద్దకు వెళ్లకుండా, ముఖ్యంగా చేపల వేట కోసం నదిలోకి దిగే సాహసం చేయవద్దని, భారీ వరద ఉధృతి నేపథ్యంలో పడవలు నడపరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, అధికారుల సూచనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ పరిశీలనలో కాగజ్‌నగర్ డీఎస్పీ వాహీదుద్దీన్, కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాల్లో క్రీడా మౌలిక సదుపాయాల పెంపు అవసరం...

(హెచ్.ప్రతాప్)

భారతదేశం గ్రామాల దేశం. దేశ జనాభాలో అధిక శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తోంది. అందువల్ల దేశ క్రీడా భవిష్యత్తు కూడా గ్రామాల్లోనే ఉంది. గ్రామీణ భారతంలో క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కావు. అవి ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తిని పెంపొందించే శక్తివంతమైన సాధనం. గ్రామాల్లో దాగి ఉన్న ప్రతిభకు సరైన మౌలిక సదుపాయాలు, శాస్త్రీయ శిక్షణ, నిరంతర ప్రోత్సాహం అందితే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి మరిన్ని పతకాలు సాధించే క్రీడాకారులు అక్కడి నుంచే వెలువడతారు. గ్రామీణ యువతలో సహజమైన శారీరక దృఢత్వం, పోరాట పటిమ, సహనం, పట్టుదల ఎక్కువగా ఉంటాయి. వ్యవసాయ ఆధారిత జీవనశైలి వారిలో శారీరక సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. అయితే సరైన శిక్షణ, క్రీడా పరికరాలు, ఆధునిక మైదానాలు, నిపుణులైన కోచ్‌లు లేకపోవడంతో ఎంతో మంది ప్రతిభావంతులు మధ్యలోనే క్రీడలకు దూరమవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు, అవకాశాల కొరత కారణంగా వారి కలలు గ్రామాలకే పరిమితమవుతున్నాయి. ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం ఒక ఆధునిక క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలి. పరుగుపందేలు, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ వంటి క్రీడలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలి. చిన్న స్థాయిలో అయినా బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్ వంటి ఇండోర్ క్రీడలకు కూడా అవకాశాలు ఉండాలి. ఆక్రమణలకు గురవుతున్న క్రీడా మైదానాలను పరిరక్షించడం స్థానిక సంస్థల బాధ్యతగా మారాలి. ప్రతి మండలంలో బహుళ ప్రయోజన క్రీడా సముదాయాలు, వ్యాయామశాలలు, ఫిట్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేయడం కాలానుగుణ అవసరం. గ్రామస్థాయిలో క్రీడా క్లబ్బులు, యువజన సంఘాలు, పాఠశాలల ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలు నిర్వహించాలి. శారీరక విద్యా ఉపాధ్యాయులు, మాజీ క్రీడాకారులు, స్థానిక కోచ్‌లను ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలి. ప్రతిభావంతులైన విద్యార్థులను చిన్న వయస్సులోనే గుర్తించి ప్రత్యేక శిక్షణ, నాణ్యమైన క్రీడా పరికరాలు, పోషకాహారం, ప్రయాణ భత్యం, పోటీ ఫీజుల మద్దతు అందించాలి. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు క్రీడా స్కాలర్‌షిప్‌లు, నివాస సౌకర్యాలు, బీమా వంటి ప్రోత్సాహకాలు కల్పిస్తే మరింత మంది క్రీడలను వృత్తిగా ఎంచుకునే అవకాశం ఉంటుంది. గ్రామీణ యువతకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే అవకాశాలను విస్తరించాలి. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రతిభావంతులను శాస్త్రీయ పద్ధతిలో ఎంపిక చేయాలి. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలి. గ్రామాల్లో టాలెంట్ హంట్ కార్యక్రమాలు, గ్రామీణ క్రీడోత్సవాలు, వార్షిక క్రీడా మహోత్సవాలు నిర్వహించడం ద్వారా కొత్త ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు జాతీయ అకాడమీల్లో శిక్షణ, విదేశీ ఎక్స్‌పోజర్ టూర్లు, అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాల్గొనే అవకాశాలు కల్పించాలి. కార్పొరేట్ సంస్థలు తమ సామాజిక బాధ్యత నిధులను గ్రామీణ క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగించేలా ప్రోత్సహించాలి. క్రీడలు యువతను మత్తుపదార్థాల వ్యసనం, అసాంఘిక కార్యకలాపాలు, నిరాశ, నిరుద్యోగ ఒత్తిడి నుంచి దూరంగా ఉంచుతాయి. అవి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని, నాయకత్వాన్ని, సమష్టిగా పనిచేసే సంస్కృతిని పెంపొందిస్తాయి. గ్రామాలు క్రీడా కేంద్రాలుగా రూపాంతరం చెందితే దేశానికి అత్యుత్తమ క్రీడాకారులు లభిస్తారు. గ్రామంలో పుట్టిన ప్రతిభ నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ల వేదికలపై భారత జెండాను రెపరెపలాడించే స్థాయికి చేరుకోవాలి. అందుకు గ్రామీణ క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధిని జాతీయ ప్రాధాన్యతగా గుర్తించి ప్రభుత్వం, స్థానిక సంస్థలు, విద్యాసంస్థలు, సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

# సామినేని ఉదయభాను జన్మదినోత్సవానికి భారీ ఏర్పాట్లు

నందిగామ, ఆగస్టు 01 (ప్రజా వీక్షణం):



ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర లీగల్ సభ్యులు మరియు సీనియర్ న్యాయవాది దాసరి వెంకటరావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో దాసరి వెంకటరావు మాట్లాడుతూ, సామినేని ఉదయభాను జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు సర్వసన్నద్ధత పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ వేదికగా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రజాసేవలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్‌లో సిర్పూర్ నియోజకవర్గ ఆర్ ఎస్ పి టీమ్ వినతి..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 01(ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బహుజన్ నాయకులు, మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ భద్రతను ఉపసంహరించకుండా, ఆయనకు ఉన్న సెక్యూరిటీ మరియు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరుతూ సిర్పూర్ నియోజకవర్గ ఆర్ ఎస్ పి టీమ్ నాయకులు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిర్పూర్ ఆర్ ఎస్ పి టీమ్ నాయకులు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడుతున్న డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రాణాలకు పలు మూలల నుండి బెదిరింపులు ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో ఆయన నిర్వహించిన కీలక బాధ్యతలు మరియు ప్రస్తుత ప్రజా జీవితాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన భద్రత విషయంలో ఎలాంటి సడలింపులు చేయకూడదని డిమాండ్ చేశారు. ప్రజా నాయకుడిగా ప్రజల్లో నిరంతరం తిరిగే ప్రవీణ్ కుమార్ సెక్యూరిటీని ఉపసంహరించడం లేదా తగ్గించడం సరికాదని, ఆయనకు బుల్లెట్ ప్రూఫ్ వాహనం మరియు తగిన పోలీస్ భద్రతను కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గానికి చెందిన ఆర్ ఎస్ పి టీమ్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు మద్దతుదారులు పాల్గొన్నారు.




# గ్రామ సమస్యలు పరిష్కారం కోసమే గ్రామ సభలు..

దేవరకద్ర ఆగస్టు 1 ప్రజా విక్షణం

సమస్యల పరిష్కారం కోసమే గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని గూర కొండ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు ఎంపీవో లక్ష్మీ నరసింహులు, హాజరై గ్రామసర్పంచ్ దాసరి చిన్నమ్మ ఉషనప్ప అధ్యక్షులు సమక్షంలో గ్రామములోని అన్ని వార్డ్ లో ఉన్న సమస్య లు తాగునిటీ సమస్య మరియు సైడ్రెన్ క్లిన్ చేయుట గురించి విధి దీపాలు గురించి సీసీ రోడ్డు గురించి ఇందిరమ్మ ఇండ్ల గురించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాల గురించి మరియు గ్రామములో చేసిన అభివృద్ధి మీద చేయవలసిన పనుల మీద ఇందిరమ్మ ఇండ్లు మీద గ్రామ ప్రజలకు తెలియ జేసిన ఎంపీడీఓ గ్రామంలో ప్రతి ఇంటికి మొక్కలు నాటలని అందరికి మొక్కలు పంపిణీ చేయడం జరిగింది ఈ గ్రామ సభకు పంచాయతీ సెక్రెటరీ రాఘవేదర్ ఉప సర్పంచ్ అందరు వార్డ్ మెంబెర్స్ మరియు గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు..

దేవరకద్ర ఆగస్టు 1 ప్రజా విక్షణం



దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ ఎమ్మెల్యే ఆదేశానుసారం గా దేవరకద్రమున్సిపాలిటీ 6వ వార్డు లో 160 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను శనివారము మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ గోపి మాధవి బాలరాజు మరియు 5వ మాజీ నెంబర్ చెన్నప్ప, ఎద్దుల ప్రభాకర్, బంగి రాజు, కమాండర్ సత్యం, బలుసుపల్లి వీరప్ప, నాగరాజు, విద్యుత్ సిబ్బంది రమేష్, నరహరి, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు



# ఏలూరులో నవాబుపేట, మారుతీ నగర్, నాగేంద్ర కాలనీలలో ఘనంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

ఏలూరు: ఆగష్టు 1 (ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆదేశాల మేరకు, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిర్ణీత సమయానికే పింఛన్ల సొమ్ములు అందేలా చూడడమే మా లక్ష్యమని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. శనివారం ఏలూరు నగరంలోని 3 మరియు 4వ డివిజన్లలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగింది. స్థానిక 3 మరియు 4వ డివిజన్ పరిధిలోని నవాబుపేట కాలనీ, మారుతీ నగర్, నాగేంద్ర కాలనీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దొడ్డిగర్ల సుభమల్లిక్, సిరిశెట్టి నారాయణ ప్రసాద, గంచీరి సురేష్, బుంగ కొండలరావు, కోసూరి మహేష్ తదితరులు పాల్గొని, డివిజన్‌లోని లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందజేశారు. ప్రతి నెలా ఒకటో తేదీనే క్రమం తప్పకుండా పింఛన్లు అందించడమే ధ్యేయమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. డివిజన్‌లో ఎదురవుతున్న కొన్ని సమస్యలను గుర్తించి, వాటిని శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని లబ్ధిదారులకు నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తోట లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు తిరుమలదేవిపేటలో ఘనంగా ఇంటింటికీ పింఛన్ల పంపిణీ కార్యక్రమం

వృద్ధులకు మరియు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ పూర్తి చేయడంతో స్థానికుల సంతృప్తి.

తిరుమలదేవిపేట ఆగష్టు 1(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా టీ.నర్సాపురం మండలంలోని తిరుమలదేవిపేట గ్రామంలో కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేలా కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఇందులో భాగంగానే తిరుమలదేవిపేటలోని 69 మరియు 70 బూత్‌ల పరిధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు నేరుగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మరీ పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్దారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ పంపిణీ కార్యక్రమం సాగడంతో స్థానికులు, వృద్ధులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను అర్హులైన పేదల చెంతకు చేరవేయడంలో నాయకులు ప్రత్యేక చొరవ చూపుతుండటంతో ఈ కార్యక్రమం స్థానికంగా విశేష ప్రాధాన్యత సంతరించుకుంది.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
02 ఆదివారం ఆగస్టు 2026
9
www.prajaveekshanam.in

## సిర్పూర్ నియోజకవర్గంలో సమస్యలు అనేకం , దశల వారీ పరిష్కారానికి కృషి....

## సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు...

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 01 (ప్రజా వీక్షణం న్యూస్)



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఔఎ2చీవఎం న్యూస్ యాప్ డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొని 37 మంది కాలర్స్ కు సమాధానం ఇచ్చిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో అనేక సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేశామని, దశలవారీగా సమస్యలను పరిష్కరి స్తామని తెలిపారు.ప్రధానంగా సలుగుపల్లి - పెంచికల్పేట్ రహదారికి, బెజ్జూర్ - సోమిని మధ్య రెండు వంతెనలకు అటవీ అనుమతులు సాధించడం పెను సవాలు గా మారిందని తెలిపారు. ప్రభుత్వంలోని నాయకులు మరియు అధికారుల సమన్వయంతో ఈ అటవీ అనుమతులు సాధించి ఈ నిర్మాణాలు చేపడతామని తెలిపారు.చాలామంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. అవినీతికి తావు లేకుండా గత సంవత్సరం 4 వేల ఇండ్లకు మంజూరు పత్రాలు ఇచ్చామని, అందులో సింహభాగం పనులు జరుగుతున్నాయని తెలిపారు.పెన్షన్లు రాక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని, వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేస్తామని తెలిపారు.

## ఆపరేషన్ ముస్కాన్-XII: 314 మంది చిన్నారులకు విముక్తి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 01 (ప్రజా వీక్షణం న్యూస్)

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జూలై 1 నుంచి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్–XIIలో మొత్తం 314 మంది చిన్నారులను రక్షించినట్లు పోలీస్ కమి షనర్ ఎన్. శ్వేత తెలిపా రు. వీరిలో 226 మంది బాల కార్మికులు, 85 మంది డ్రాప్అవుట్ విద్యార్థులు ఉన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన యజమాను లపై 55 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా, 92 ఇన్‌స్పెక్షన్ రిపోర్టులు నమోదు చేశారు. రక్షించిన చిన్నారుల్లో 130 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారని పేర్కొన్నా రు. “పిల్లలు బడిలో ఉండాలి కానీ పనిలో కాదు” అని కమిషనర్ స్పష్టం చేస్తూ, బాల కార్మికు లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




## సీఎంఆర్ డెలివరీలు సకాలంలో పూర్తి చేయాలి

## ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 01 (ప్రజా వీక్షణం న్యూస్)

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి మాట్లా డుతూ, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను ఎఫ్‌సీఐ కి జాప్యం లేకుండా అంద జేయాలని అధికారులను, రైస్ మిల్లర్లను ఆదేశించా రు. సీఎంఆర్ బకాయిలను వెంటనే పూర్తి చేయాలని, రబీ సీజన్ మిల్లింగ్‌ను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ బకాయిలు చెల్లించని డిఫాల్ట్ మిల్లర్లపై ఆర్ఆర్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుని అవసరమైతే ఆస్తుల జప్తు ప్రక్రియ ప్రారం భించాలని తహసీల్దార్లకు ఆదేశించారు.



# భారతీయ రసాయనశాస్త్ర పితామహుడు ఆచార్య ప్రఫుల్ల చంద్రరాయ్

## - నేడు పి సి రాయ్ జయంతి

ఆచార్య ప్రఫుల్ల చంద్రరాయ్ భారతదేశం సగర్వంగా చెప్పుకోదగ్గ దేశభక్తుడు. భారతీయ రసాయన శాస్త్ర పితామహుడే కాదు, భారతీయ పారిశ్రామిక రంగ పితామహుడు కూడా.. శాస్త్రవేత్త, ప్రొఫెసర్, మానవవాది, బహుభాషా కోవిదుడు, ఆజన్మ బ్రహ్మచారి, దేశానికి సర్వస్వం అర్పించిన త్యాగశీలి. ఇలా ఎన్నిరకాలుగా చెప్పుకున్నా ఆచార్య ప్రఫుల్ల చంద్రరాయ్ గురించి ఇంకా కొన్ని విశేషాలు మిగిలిపోతూనే ఉంటాయి. ఒకరకంగా సాధారణ వ్యక్తుల్లో అసాధారణమైన వ్యక్తి. అంతర్జాతీయ వైజ్ఞానిక పరిశోధనా రంగం గుర్తించి, చేపట్టాల్సిన పరిశోధనల్ని ప్రొఫెసర్ పి.సి.రాయ్ ఒక రసాయనిక శాస్త్రవేత్తగా ఒంటిచేత్తో చేసి చూపించాడు. భారత దేశం వంటి ఒక అభివృద్ధి చెందుతున్న దేశం, ఖరీదైన మందులను దిగుమతి చేసుకోవడాన్ని చూసి భరించలేక పోయాడు. ఆయనలోని ఆర్థికవేత్త, మానవవాది బయటికి వచ్చాడు. ఆ దిశలో తన పరిశోధనలు కొనసాగాలని కార్యరంగంలోకి దూకాడు. మొదట జంతు కళేబరాల్లోంచి ఎముకలు తీసి, వాటిలోంచి మందుల తయారీకి కావల్సిన మూలకాల్ని తయారు చేశాడు. ఇది జనానికి మింగుడు పడలేదు. కాని, దిగుమతి చేసుకున్న విదేశీ మందుల కన్నా ఈ స్వదేశీ మందులే బాగా పని చేస్తున్నాయని అటు వైద్యులు, ఇటు సామాన్య ప్రజలు గుర్తించారు. 1896లో పి.సి. రాయ్ కనుగొన్న రసాయనిక మూలకం మెర్క్యురస్ నైట్రైట్ గురించిన పరిశోధన పత్రాలు ఇటు ఇంగ్లాండ్‌లోనూ అటు జర్మనీలోనూ అచ్చయ్యాయి. దాంతో సర్ హెన్రీ రస్కోతో పాటు ప్రపంచ శాస్త్రవేత్తలంతా అబ్బురపడ్డారు. వసతులు సరిగా లేని భారతదేశం నుండి ఇంతటి పరిశోధన వెలువడడం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. నాటి బెంగాల్‌లోని రారులి–కాటిపారా లో ప్రఫుల్ల చంద్రరాయ్ 1861 ఆగష్టు 2న జన్మించాడు. ఇప్పుడు ఆ ప్రాంతం బంగ్లాదేశ్‌లో ఉంది. తండ్రి హరీష్‌చంద్ర చౌదరి తల్లి భువన మోహినీ దేవి. పి.సి.రాయ్ బాల్యం నుండి సైన్సు- సాహిత్యం ఇష్టపడేవాడు. మెట్రోపాలిటన్ ఇనిస్టిట్యూట్ కాలేజిలో చదివాడు. (1880) ఈ సంస్థ ఈశ్వర చంద్ర విద్యాసాగర్ నెలకొల్పింది. తండ్రి ఆస్తిపరుడేమీ కాకపోయినా, కొడుకు బాగా చదువుకుని గొప్పవాడు కావాలని కలలు కనేవాడు. తండ్రి కలలను అర్థం చేసుకున్న పి.సి.రాయ్, భౌతిక, రసాయనిక, వృక్ష, జంతు శాస్త్రాలు అభ్యసించాడు. కళాశాలలో చురుకైన విద్యార్థిగా గుర్తింపబడడంతో పాటు తండ్రిపై భారం పడకుండా, బ్రిటన్‌లోని ఎడింబరో యూనివర్సిటీ గిల్ క్రైస్ట్ స్కాలర్‌షిప్ సంపాదించాడు. ఆ రోజుల్లో ఈ స్కాలర్‌షిప్ భారతదేశం నుండి ఇద్దరికే వచ్చింది. ఒకరు ప్రఫుల్ల చంద్ర అయితే, మరొకరు బహద్దూర్ జీ. బొంబాయికి చెందిన పార్సీ విద్యార్థి! 1882లో ఇంగ్లాండ్ వెళుతున్నప్పుడు ప్రఫుల్ల చంద్రకు ఓడలో ద్వారకానాథ్ రాయ్ పరిచయమయ్యాడు. ఆయన అప్పుడు వైద్యశాస్త్రం చదవడానికి వెళుతున్న విద్యార్థి. ప్రఫుల్ల చంద్ర ఎడింబరో విశ్వవిద్యాలయానికి చేరేనాటికి అక్కడే కేంబ్రిడ్జి యూనివర్సిటీలో జగదీశ్ చంద్రబోస్ విద్యార్థిగా ఉన్నాడు. జగదీశ్ చంద్రబోస్ మెజిస్ట్రేట్ కొడుకు. ఖరీదైన కేంబ్రిడ్జ్ చదువును భరించగలిగాడు. ప్రఫుల్లచంద్ర పేదరికంలో నుంచి వచ్చినవాడు. పైగా స్కాలర్‌షిప్‌పై వెళ్లినవాడు. ఎలాగైతేనేం ఇద్దరు మహనీయులు బ్రిటన్‌లో కలిసి గొప్ప స్నేహితులయ్యారు. వైజ్ఞానికంగా మాతృదేశానికి ఎనలేని సేవలు అందించారు. కీర్తి ప్రతిష్టల్ని ఆర్జించి పెట్టారు. తర్వాత కాలంలో ఇద్దరూ బ్రిటిష్ ప్రభుత్వంతో ‘సర్’ బిరుదు సాధించుకొచ్చారు. పరాయి పాలనలో ఉంటూ కూడా, దేశ గౌరవాన్ని అత్యున్నత స్థాయికి తీసుకుపోయారు. ఈ దేశ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాల్సిన విషయమిది! డాక్టరేట్ సాధించి, స్వదేశం తిరిగివచ్చిన పి.సి.రాయ్, ఉద్యోగం లేక ఎన్నో అవస్థలు పడాల్సి వచ్చింది. బ్రిటీష్ అధికారుల పక్షపాతానికి, నిర్లక్ష్యానికి గురై ‘నిరుద్యోగ జీనియస్’గా కాలం వెళ్లబుచ్చాల్సి వచ్చింది. చివరకు ప్రొవెన్షియల్ సర్వీసెస్‌లలో నెలకు రెండు వందల యాభై జీతం మీద అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగంలో స్థిరపడాల్సి వచ్చింది. కానీ, అనతి కాలంలోనే ప్రొఫెసర్‌గా, రీసర్చర్‌గా ఎవరూ ఊహించనంతగా రాయ్ ఎదిగిపోయాడు. ఎన్నో స్వదేశీ, విదేశీ భాషల్లో ప్రావీణ్యం సంపాదించిన ప్రఫుల్ల చంద్ర “మాతృభాషల్లో బోధన జరగాలన్న” ఆలోచనను తొలిసారిగా ప్రవేశపెట్టాడు. స్వాతంత్ర్యం రాకముందే, దేశంలో జరగాల్సిన ఒక ముఖ్యమైన మార్పుకు నాంది పలికాడు. ఆలోచిస్తే అది ఎంత విప్లవాత్మకమైన సూచనో అర్థం అవుతుంది.1888–1916 మధ్య కాలంలో 28 ఏండ్లు కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజిలో కెమిస్ట్రీ డిపార్టుమెంట్‌లో ప్రొఫెసర్‌గా పనిచేసిన పి.సి.రాయ్ మళ్లీ ఇక్కడ కొంతకాలం సర్ జగదీష్ చంద్రబోస్‌తో కలిసి పనిచేశాడు. అయితే ఆయన ఫిజిక్స్ డిపార్టుమెంట్‌లో ప్రొఫెసర్‌గా ఉండేవాడు. ఆ రోజుల్లో ప్రఫుల్ల చంద్ర తన ఇంటినే ప్రయోగశాలగా మార్చుకున్నాడు. కసాయివాడి దగ్గర పశువుల ఎముకలు కొనుక్కొని వచ్చి, తన ఇంటి ఆవరణలో ఒక గోతిలో వేస్తూ ఉండేవాడు. ఆ ఎముకలు కాల్చి ప్రయోగాలు చేస్తుండేవాడు. ఈ పిచ్చి ప్రొఫెసర్ పనులేమిటని చుట్టుపక్కల వారు ఆశ్చర్యపోయేవారు. ఒక్కోసారి భయకంపితులయ్యేవారు. ఎందుకంటే, ఆయన పశువుల ఎముకల్ని కాలుస్తూ ఉండేవాడు. కొంతమంది దుర్వాసన భరించలేక, మరి కొంతమంది మండే ఎముకల్ని చూసి భయపడి, పోలీసులకు ఫిర్యాదులు చేస్తుండేవారు. పి.సి.రాయ్ తన ప్రయోగాలు కొనసాగిస్తుండగా పోలీసులు రావడం, బెదిరించి ఆపు చేయించడం జరుగుతూ ఉండేది. అలా చుట్టుండే సమాజం పోలీసుల బాధపడలేక విసిగిపోయి ఉన్నప్పుడు ఒక మిత్రుడు వచ్చి ఊరిబయట నిర్జన ప్రదేశంలో ఒక స్థలాన్ని చూపించాడు. అందుకు తగిన సహకారం అందించాడు. ఇకనేం రాయ్ తన మకాం ఊరి బయటికి మార్చాడు. ప్రయోగాలు కొనసాగించి చివరకు విజయం సాధించాడు. సమాజాన్ని ముందుకు నడిపించాలనుకున్న ఏవ్యక్తి అయినా, మొదట సమాజం విసిరే రాళ్లను భరించాలి ఆ విషయం ఆయనకు అనుభవం మీద తెలిసొచ్చింది.చుట్టు పక్కల ప్రజలు, పోలీసులే కాదు తర్వాత కాలంలో మున్సిపల్ అధికారులు కూడా రంగ ప్రవేశం చేసి అందరికందరూ ఆయన్ను చంపుకుతిన్నారు. తను మాంత్రికుడిని కాదని, ఒక పరిశోధకుడిననీ ఇవన్నీ తను హత్యచేసి చంపిన మనుషుల ఎముకలు కావని, కొనుక్కుని వచ్చిన పశువుల ఎముకలనీ ప్రఫుల్ల చంద్ర నిరంతరం అందరికీ అన్ని చోట్లా సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వచ్చేది. ఎవరెన్ని బాధలు పెట్టినా, ఎవరెంతగా హింసించినా ఆయన తన ఆత్మస్థైర్యం కోల్పోలేదు, ఆయన చేయాలనుకున్న పరిశోధనలు ఆపలేదు. జీవితాల్ని త్యాగం చేసి, సమాజ ఉద్ధరణకు కృషిచేసిన శాస్త్రవేత్తల్ని మానవవాదులుగా




మొదట గుర్తించాలి. వారి వైజ్ఞానిక కృషి గురించి విద్యాలయాల్లో బోధిస్తారు కానీ, వారి వ్యక్తిగత జీవితం గురించి, వారి త్యాగాల గురించి కూడా అన్ని స్థాయిల్లో విద్యార్థులకు బోధిస్తూ ఉండాలి. అది యువతీయువకుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.ప్రఫుల్ల చంద్రరాయ్ చేసిన పరిశోధనలు ఏవంటే ఆయన ఎముకల బూడిదకు సల్ఫ్యూరిక్ ఆమ్లం కలిపేవాడు. వచ్చిన సున్నపు సూపర్ ఫాస్ఫేటోకు సోడా కలిపేవాడు. దానితో సోడా ఫాస్ఫేట్ వచ్చేది. దాన్ని ఒక పెద్ద బేసిన్‌లో ఉంచి మరగబెడితే ఫాస్ఫేట్ క్రిస్టల్స్ ఏర్పడేవి. ఆ క్రిస్టల్స్‌లో ఒక చిన్న భాగాన్ని యువకుడైన ప్రఫుల్ల చంద్ర చప్పరించి చూశాడు. వృధాగా పోయే పశువుల ఎముకల నుండి వైద్య పరమైన ఒక రసాయనిక మూలకం తయారయ్యిందని కనుగొన్నాడు. విదేశాల నుండి దిగుమతి చేసుకునే మందుల కన్నా, దీన్ని ఇక్కడ తక్కువ ధరలో తయారు చేసుకోవచ్చని గుర్తించిన రాయ్, దానితో ఒక టానిక్ తయారు చేశాడు. తనకు పరిచయమున్న ఒకరిద్దరు డాక్టర్లకు ఇచ్చి పరిశీలించామన్నాడు. అంతే ఆ టానిక్ బాగా పనిచేస్తోందని వారు ధృవీకరించారు. అతి కొద్ది సమయంలోనే విషయం బెంగాల్ అంతా తెలిసిపోయింది. పి.సి.రాయ్ తయారు చేసిన టానిక్‌కు ఎక్కడ లేని డిమాండ్ వచ్చింది. ఆవిధంగా ఒక రసాయనిక శాస్త్ర పరిశోధన పరిశ్రమగా మారింది. అది ”బెంగాల్ కెమికల్ అండ్ ఫార్మాసుటికల్ వర్క్స్”గా రూపుదిద్దుకుంది. తర్వాత కాలంలో దేశంలోనే అది, అతి పెద్ద కెమికల్ ఫర్మ్‌గా మారింది. రసాయనిక శాస్త్రానికీ పారిశ్రామిక రంగానికి ప్రఫుల్ల చంద్రరాయ్ ఆద్యుడయ్యింది అందుకే!ఒక వైపు కాలేజిలో బోధన, మరోవైపు పరిశోధన. ఇంకోవైపు బెంగాల్ ఫార్మాసూటికల్ ఫర్మ్ ఇవన్నీ కాకుండా రచనలు చేయడం,అసలు ఊపిరి మెసలని పరిస్థితుల్లో అన్నింటినీ కాదని స్వాతంత్ర్యోద్యమంలోకి దూకడం మరొక మలుపు! అప్పుడే ఆయన ఒక మాట చెప్పాడు. ”సైన్స్ కెన్ వెయిట్ స్వరాజ్ కెనాట్” అని. ”సైన్స్ పరిశోధనల్ని ఆపొచ్చు కానీ స్వరాజ్యాన్ని సాధించుకోవడం ఆపలేం” అని అర్థం! ఆ రోజుల్లో ఆయనకు ప్రొఫెసర్‌గా లభించే ఎనిమిది వందల నెల జీతంలో కేవలం నలభై రూపాయలు తన ఖర్చులకు ఉంచుకుని, మిగతా డబ్బు సమాజాభివృద్ధి కోసం, ప్రజల కోసం ఖర్చు చేసిన మహాత్ముడాయన. ఆయనది ఎంత గొప్ప వ్యక్తిత్వమో, ఎంతటి నిరాడంబర జీవితమో మన యువతీ యువకులకు చెపుతూ ఉండాలి. బ్రిటన్ నుండి తిరిగొచ్చాక సూటు బూటు వదిలేసి, సాధారణ భారతీయ పౌరుడి లాగా గడిపాడు. రాయ్ వ్యక్తిత్వం గురించి గోపాల కృష్ణ గోఖలే ద్వారా తెలుసుకున్న మహాత్మా గాంధీజీ కంటే కూడా ఆయన ఇంకా...ఇంకా సాదాసీదా జీవితం గడిపేవాడు. విద్యార్థులకే కాదు సమాజంలో అందరికీ ‘ఆచార్యుడ’ని కితాబిచ్చాడు గాంధీ.ఆయన దేశభక్తినీ, త్యాగనిరతిని, జ్ఞానపిపాసను శ్లాఘించాడు. శాస్త్రవేత్తలకే శాస్త్రవేత్త అని కూడా గాంధీజీ ప్రశంసించాడు.బెంగాలీలోనూ, ఇంగ్లీషులోనూ అనేక రచనలు చేసిన పి.సి. రాయ్, ”ఒక బెంగాల్ రసాయనిక శాస్త్ర వేత్త జీవితమూ ప్రయోగము” శీర్షికన తన ఆత్మకథ రాసుకున్నాడు. అందులో ఒకచోట ఆయన తన కోర్కెను వెలిబుచ్చాడు. అదేమిటంటే ”మళ్లీ తను ఈ దేశంలోనే రసాయన శాస్త్రవేత్తగా పుట్టి, ఇప్పుడు చేయలేని పరిశోధనలు మరిన్ని చేసి, ఈ దేశ ప్రజలకు వైజ్ఞానికంగా సేవ చేయాలని ఉందని!” రాసుకున్నాడు. ఈ దేశం పట్ల దేశప్రజల పట్ల ఆయనకున్న గాఢమైన, లోతైన ప్రేమను ఆవిధంగా వ్యక్తం చేసుకున్నాడు. 1944 జూన్ 16న 82 ఏండ్ల వయస్సులో కోల్‌కాతా లో మరణించారు. బ్రహ్మచారిగా ఉండి, తన సర్వస్వం దేశానికి అర్పించిన దేశభక్తుడు పిసి.రాయ్.

## పారమిత పాఠశాలలో ఘనంగా భోనాల పండుగ సంబరాలు



కరీంనగర్ ఆగస్టు 01( ప్రజా వీక్షణం)

మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఆషాఢ మాస భోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పారమిత విద్యాసంస్థల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు బోనాలు ఎత్తుకుని, పులివేషాలు, పోతురాజుల వేషధారణతో డప్పు సప్పుల నడుమ అమ్మవారికి బోనాలు




సమర్పించగా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రసూన ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు సంప్రదాయాలను తెలుసుకుని సంస్కృతిని భావితరాలకు అందించేలా ముందుకు సాగాలని సూచించారు. స్త్రీశక్తి గొప్పతనాన్ని గౌరవించాలని పిలుపునిచ్చారు. పాఠశాల ఛైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు భోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# భారతీయ రసాయనశాస్త్ర పితామహుడు ఆచార్య ప్రఫుల్ల చంద్రరాయ్

## -నేడు పి సి రాయ్ జయంతి




ఆచార్య ప్రఫుల్ల చంద్రరాయ్ భారతదేశం సగర్వంగా చెప్పుకోదగ్గ దేశభక్తుడు. భారతీయ రసాయన శాస్త్ర పితామహుడే కాదు, భారతీయ పారిశ్రామిక రంగ పితామహుడు కూడా.. శాస్త్రవేత్త, ప్రొఫెసర్, మానవవాది, బహుభాషా కోవిదుడు, ఆజన్మ బ్రహ్మచారి, దేశానికి సర్వస్వం అర్పించిన త్యాగశీలి. ఇలా ఎన్నిరకాలుగా చెప్పుకున్నా ఆచార్య ప్రఫుల్ల చంద్రరాయ్ గురించి ఇంకా కొన్ని విశేషాలు మిగిలిపోతూనే ఉంటాయి. ఒకరకంగా సాధారణ వ్యక్తుల్లో అసాధారణమైన వ్యక్తి. అంతర్జాతీయ వైజ్ఞానిక పరిశోధనా రంగం గుర్తించి, చేపట్టాల్సిన పరిశోధనల్ని ప్రొఫెసర్ పి.సి.రాయ్ ఒక రసాయనిక శాస్త్రవేత్తగా ఒంటిచేత్తో చేసి చూపించాడు. భారత దేశం వంటి ఒక అభివృద్ధి చెందుతున్న దేశం, ఖరీదైన మందులను దిగుమతి చేసుకోవడాన్ని చూసి భరించలేక పోయాడు. ఆయనలోని ఆర్థికవేత్త, మానవవాది బయటికి వచ్చాడు. ఆ దిశలో తన పరిశోధనలు కొనసాగాలని కార్యరంగంలోకి దూకాడు. మొదట జంతు కళేబరాల్లోంచి ఎముకలు తీసి, వాటిలోంచి మందుల తయారీకి కావల్సిన మూలకాల్ని తయారు చేశాడు. ఇది జనానికి మింగుడు పడలేదు. కాని, దిగుమతి చేసుకున్న విదేశీ మందుల కన్నా ఈ స్వదేశీ మందులే బాగా పని చేస్తున్నాయని అటు వైద్యులు, ఇటు సామాన్య ప్రజలు గుర్తించారు. 1896లో పి.సి. రాయ్ కనుగొన్న రసాయనిక మూలకం మెర్క్యురస్ నైట్రైట్ గురించిన పరిశోధన పత్రాలు ఇటు ఇంగ్లాండ్‌లోనూ అటు జర్మనీలోనూ అచ్చయ్యాయి. దాంతో సర్ హెన్రీ రస్కోతో పాటు ప్రపంచ శాస్త్రవేత్తలంతా అబ్బురపడ్డారు. వసతులు సరిగా లేని భారతదేశం నుండి ఇంతటి పరిశోధన వెలువడడం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. నాటి బెంగాల్‌లోని రారులి-కాటిపారా లో ప్రఫుల్ల చంద్రరాయ్ 1861 ఆగష్టు 2న జన్మించాడు. ఇప్పుడు ఆ ప్రాంతం బంగ్లాదేశ్‌లో ఉంది. తండ్రి హరీష్‌చంద్ర చౌదరి తల్లి భువన మోహినీ దేవి. పి.సి.రాయ్ బాల్యం నుండి సైన్సు- సాహిత్యం ఇష్టపడేవాడు. మెట్రోపాలిటన్ ఇనిస్టిట్యూట్ కాలేజిలో చదివాడు. (1880) ఈ సంస్థ ఈశ్వర చంద్ర విద్యాసాగర్ నెలకొల్పింది. తండ్రి ఆస్తిపరుడేమీ కాకపోయినా, కొడుకు బాగా చదువుకుని గొప్పవాడు కావాలని కలలు కనేవాడు. తండ్రి కలలను అర్థం చేసుకున్న పి.సి.రాయ్, భౌతిక, రసాయనిక, వృక్ష, జంతు శాస్త్రాలు అభ్యసించాడు. కళాశాలలో చురుకైన విద్యార్థిగా గుర్తింపబడడంతో పాటు తండ్రిపై భారం పడకుండా, బ్రిటన్‌లోని ఎడింబరో యూనివర్సిటీ గిల్ క్రైస్ట్ స్కాలర్‌షిప్ సంపాదించాడు. ఆ రోజుల్లో ఈ స్కాలర్‌షిప్ భారతదేశం నుండి ఇద్దరికే వచ్చింది. ఒకరు ప్రఫుల్ల చంద్ర అయితే, మరొకరు బహద్దూర్ జీ. బొంబాయికి చెందిన పార్సీ విద్యార్థి! 1882లో ఇంగ్లాండ్ వెళుతున్నప్పుడు ప్రఫుల్ల చంద్రకు ఓడలో ద్వారకానాథ్ రాయ్ పరిచయమయ్యాడు. ఆయన అప్పుడు వైద్యశాస్త్రం చదవడానికి వెళుతున్న విద్యార్థి. ప్రఫుల్ల చంద్ర ఎడింబరో విశ్వవిద్యాలయానికి చేరేనాటికి అక్కడే కేంబ్రిడ్జి యూనివర్సిటీలో జగదీశ్ చంద్రబోస్ విద్యార్థిగా ఉన్నాడు. జగదీశ్ చంద్రబోస్ మెజిస్ట్రేట్ కొడుకు. ఖరీదైన కేంబ్రిడ్జ్ చదువును భరించగలిగాడు. ప్రఫుల్లచంద్ర పేదరికంలో నుంచి వచ్చినవాడు. పైగా స్కాలర్‌షిప్‌పై వెళ్లినవాడు. ఎలాగైతేనేం ఇద్దరు మహనీయులు బ్రిటన్‌లో కలిసి గొప్ప స్నేహితులయ్యారు. వైజ్ఞానికంగా మాతృదేశానికి ఎనలేని సేవలు అందించారు. కీర్తి ప్రతిష్టల్ని ఆర్జించి పెట్టారు. తర్వాత కాలంలో ఇద్దరూ బ్రిటిష్ ప్రభుత్వంతో 'సర్' బిరుదు సాధించుకొచ్చారు. పరాయి పాలనలో ఉంటూ కూడా, దేశ గౌరవాన్ని అత్యున్నత స్థాయికి తీసుకుపోయారు. ఈ దేశ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాల్సిన విషయమిది! డాక్టరేట్ సాధించి, స్వదేశం తిరిగివచ్చిన పి.సి.రాయ్, ఉద్యోగం లేక ఎన్నో అవస్థలు పడాల్సి వచ్చింది. బ్రిటీష్ అధికారుల పక్షపాతానికి, నిర్లక్ష్యానికి గురై 'నిరుద్యోగ జీనియస్'గా కాలం వెళ్లబుచ్చాల్సి వచ్చింది. చివరకు ప్రొవెన్షియల్ సర్వీసెస్‌లలో నెలకు రెండు వందల యాభై జీతం మీద అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగంలో స్థిరపడాల్సి వచ్చింది. కానీ, అనతి కాలంలోనే ప్రొఫెసర్‌గా, రీసర్చెర్‌గా ఎవరూ ఊహించనంతగా రాయ్ ఎదిగిపోయాడు. ఎన్నో స్వదేశీ, విదేశీ భాషల్లో ప్రావీణ్యం సంపాదించిన ప్రఫుల్ల చంద్ర "మాతృభాషల్లో బోధన జరగాలన్న" ఆలోచనను తొలిసారిగా ప్రవేశపెట్టాడు. స్వాతంత్ర్యం రాకముందే, దేశంలో జరగాల్సిన ఒక ముఖ్యమైన మార్పుకు నాంది పలికాడు. ఆలోచిస్తే అది ఎంత విప్లవాత్మకమైన సూచనో అర్థం అవుతుంది. 1888-1916 మధ్య కాలంలో 28 ఏండ్లు కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజిలో కెమిస్ట్రీ డిపార్టుమెంట్‌లో ప్రొఫెసర్‌గా పనిచేసిన పి.సి.రాయ్ మళ్లీ ఇక్కడ కొంతకాలం సర్ జగదీష్ చంద్రబోస్‌తో కలిసి పనిచేశాడు. అయితే ఆయన ఫిజిక్స్ డిపార్టుమెంట్‌లో ప్రొఫెసర్‌గా ఉండేవాడు. ఆ రోజుల్లో ప్రఫుల్ల చంద్ర తన ఇంటినే ప్రయోగశాలగా మార్చుకున్నాడు. కసాయివాడి దగ్గర పశువుల ఎముకలు కొనుక్కుని వచ్చి, తన ఇంటి ఆవరణలో ఒక గోతిలో వేస్తూ ఉండేవాడు. ఆ ఎముకలు కాల్చి ప్రయోగాలు చేస్తుండేవాడు. ఈ పిచ్చి ప్రొఫెసర్ పనులేమిటని చుట్టుపక్కల వారు ఆశ్చర్యపోయేవారు. ఒక్కోసారి భయకంపితులయ్యేవారు. ఎందుకంటే, ఆయన పశువుల ఎముకల్ని కాలుస్తూ ఉండేవాడు. కొంతమంది దుర్వాసన భరించలేక, మరి కొంతమంది మండే ఎముకల్ని చూసి భయపడి, పోలీసులకు ఫిర్యాదులు చేస్తుండేవారు. పి.సి.రాయ్ తన ప్రయోగాలు కొనసాగిస్తుండగా పోలీసులు రావడం, బెదిరించి ఆపు చేయించడం జరుగుతూ ఉండేది. అలా చుట్టుండే సమాజం పోలీసుల బాధపడలేక విసిగిపోయి ఉన్నప్పుడు ఒక మిత్రుడు వచ్చి ఊరిబయట నిర్జన ప్రదేశంలో ఒక స్థలాన్ని చూపించాడు. అందుకు తగిన సహకారం అందించాడు. ఇకనేం రాయ్ తన మకాం ఊరి బయటికి మార్చాడు. ప్రయోగాలు కొనసాగించి చివరకు విజయం సాధించాడు. సమాజాన్ని ముందుకు నడిపించాలనుకున్న ఏవ్యక్తి అయినా, మొదట సమాజం విసిరే రాళ్లను భరించాలి ఆ విషయం ఆయనకు అనుభవం మీద తెలిసొచ్చింది. చుట్టు పక్కల ప్రజలు, పోలీసులే కాదు తర్వాత కాలంలో మున్సిపల్ అధికారులు కూడా రంగ ప్రవేశం చేసి అందరికందరూ ఆయన్ను చంపుకుతిన్నారు. తను మాంత్రికుడిని కాదని, ఒక పరిశోధకుడిననీ ఇవన్నీ తను హత్యచేసి చంపిన మనుషుల ఎముకలు కావని, కొనుక్కుని వచ్చిన పశువుల ఎముకలనీ ప్రఫుల్ల చంద్ర నిరంతరం అందరికీ అన్ని చోట్లా సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వచ్చేది. ఎవరెన్ని బాధలు పెట్టినా, ఎవరెంతగా హింసించినా ఆయన తన ఆత్మస్థైర్యం కోల్పోలేదు, ఆయన చేయాలనుకున్న పరిశోధనలు ఆపలేదు. జీవితాల్ని త్యాగం చేసి, సమాజ ఉద్ధరణకు కృషిచేసిన శాస్త్రవేత్తల్ని మానవవాదులుగా మొదట గుర్తించాలి. వారి వైజ్ఞానిక కృషి గురించి విద్యాలయాల్లో బోధిస్తారు కానీ, వారి వ్యక్తిగత జీవితం గురించి, వారి త్యాగాల గురించి కూడా అన్ని స్థాయిల్లో విద్యార్థులకు బోధిస్తూ ఉండాలి. అది యువతీయువకుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రఫుల్ల చంద్రరాయ్ చేసిన పరిశోధనలు ఏవంటే ఆయన ఎముకల బూడిదకు సల్ఫూరిక్ ఆమ్లం కలిపేవాడు. వచ్చిన సున్నపు సూపర్ ఫాస్ఫేటోకు సోడా కలిపేవాడు. దానితో సోడా ఫాస్ఫేట్ వచ్చేది. దాన్ని ఒక పెద్ద బేసిన్‌లో ఉంచి మరగబెడితే ఫాస్ఫేట్ క్రిస్టల్స్ ఏర్పడేవి. ఆ క్రిస్టల్స్‌లో ఒక చిన్న భాగాన్ని యువకుడైన ప్రఫుల్ల చంద్ర చప్పరించి చూశాడు. వృథాగా పోయే పశువుల ఎముకల నుండి వైద్య పరమైన ఒక రసాయనిక మూలకం తయారయ్యిందని కనుగొన్నాడు. విదేశాల నుండి దిగుమతి చేసుకునే మందుల కన్నా, దీన్ని ఇక్కడ తక్కువ ధరలో తయారు చేసుకోవచ్చని గుర్తించిన రాయ్, దానితో ఒక టానిక్ తయారు చేశాడు. తనకు పరిచయమున్న ఒకరిద్దరు డాక్టర్లకు ఇచ్చి పరిశీలించామన్నాడు. అంతే ఆ టానిక్ బాగా పనిచేస్తోందని వారు ధృవీకరించారు. అతి కొద్ది సమయంలోనే విషయం బెంగాల్ అంతా తెలిసిపోయింది. పి.సి.రాయ్ తయారు చేసిన టానిక్‌కు ఎక్కడ లేని డిమాండ్ వచ్చింది. ఆవిధంగా ఒక రసాయనిక శాస్త్ర పరిశోధన పరిశ్రమగా మారింది. అది "బెంగాల్ కెమికల్ అండ్ ఫార్మాసుటికల్ వర్క్స్"గా రూపుదిద్దుకుంది. తర్వాత కాలంలో దేశంలోనే అది, అతి పెద్ద కెమికల్ ఫర్మ్‌గా మారింది. రసాయనిక శాస్త్రానికీ పారిశ్రామిక రంగానికి ప్రఫుల్ల చంద్రరాయ్ ఆద్యుడయ్యింది అందుకే! ఒక వైపు కాలేజిలో బోధన, మరోవైపు పరిశోధన. ఇంకోవైపు బెంగాల్ ఫార్మాసూటికల్ ఫర్మ్ ఇవన్నీ కాకుండా రచనలు చేయడం, అసలు ఊపిరి మెసలని పరిస్థితుల్లో అన్నింటినీ కాదని స్వాతంత్ర్యోద్యమంలోకి దూకడం మరొక మలుపు! అప్పుడే ఆయన ఒక మాట చెప్పాడు. "సైన్స్ కెన్ వెయిట్ స్వరాజ్ కెనాట్" అని. "సైన్స్ పరిశోధనల్ని ఆపొచ్చు కానీ స్వరాజ్యాన్ని సాధించుకోవడం ఆపలేం" అని అర్థం! ఆ రోజుల్లో ఆయనకు ప్రొఫెసర్‌గా లభించే ఎనిమిది వందల నెల జీతంలో కేవలం నలభై రూపాయలు తన ఖర్చులకు ఉంచుకుని, మిగతా డబ్బు సమాజాభివృద్ధి కోసం, ప్రజల కోసం ఖర్చు చేసిన మహాత్ముడాయన. ఆయనది ఎంత గొప్ప వ్యక్తిత్వమో, ఎంతటి నిరాడంబర జీవితమో మన యువతీ యువకులకు చెపుతూ ఉండాలి. బ్రిటన్ నుండి తిరిగొచ్చాక సూటు బూటు వదిలేసి, సాధారణ భారతీయ పౌరుడి లాగా గడిపాడు. రాయ్ వ్యక్తిత్వం గురించి గోపాల కృష్ణ గోఖలే ద్వారా తెలుసుకున్న మహాత్మా గాంధీజీ కంటే కూడా ఆయన ఇంకా...ఇంకా సాదాసీదా జీవితం గడిపేవాడు. విద్యార్థులకే కాదు సమాజంలో అందరికీ 'ఆచార్యుడ'ని కితాబిచ్చాడు గాంధీ. ఆయన దేశభక్తినీ, త్యాగనిరతిని, జ్ఞానపిపాసను శ్లాఘించాడు. శాస్త్రవేత్తలకే శాస్త్రవేత్త అని కూడా గాంధీజీ ప్రశంసించాడు. బెంగాలీలోనూ, ఇంగ్లీషులోనూ అనేక రచనలు చేసిన పి.సి. రాయ్, "ఒక బెంగాల్ రసాయనిక శాస్త్ర వేత్త జీవితమూ ప్రయోగము" శీర్షికన తన ఆత్మకథ రాసుకున్నాడు. అందులో ఒకచోట ఆయన తన కోర్కెను వెలిబుచ్చాడు. అదేమిటంటే "మళ్లీ తను ఈ దేశంలోనే రసాయన శాస్త్రవేత్తగా పుట్టి, ఇప్పుడు చేయలేని పరిశోధనలు మరిన్ని చేసి, ఈ దేశ ప్రజలకు వైజ్ఞానికంగా సేవ చేయాలని ఉందని!" రాసుకున్నాడు. ఈ దేశం పట్ల దేశప్రజల పట్ల ఆయనకున్న గాఢమైన, లోతైన ప్రేమను ఆవిధంగా వ్యక్తం చేసుకున్నాడు. 1944 జూన్ 16న 82 ఏండ్ల వయస్సులో కోల్‌కాతా లో మరణించారు. బ్రహ్మచారిగా ఉండి, తన సర్వస్వం దేశానికి అర్పించిన దేశభక్తుడు పిసి.రాయ్.

# ర్యాగింగ్ కు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారంగా కఠిన శిక్షలు అమలులో వున్నాయి

## -మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, ఆగస్టు 01:**

యుజిసి మార్గదర్శక ప్రకారం విద్య సంస్థలలో ర్యాగింగ్ వ్యతిరేక చట్టాలతో పాటు,అనేక మార్గదర్శకాలు అమలులో ఉన్నాయని, ఎవరేని వ్యక్తులు తోటి విద్యార్థుల పై కళాశాల ప్రాంగణంలో గాని,బయట గాని ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన శిక్ష లు పడతాయని మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది తెలిపారు. శనివారం మండల న్యాయ సేవ సమితి ఆధ్వర్యాన జేఎన్టీయు మంథని ఇంజనీరింగ్ కళాశాల లో ర్యాగింగ్ పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది మాట్లాడుతూ ర్యాగింగ్ అనైతిక చర్య, అమానవీయం అని పేర్కొన్నారు, భారతీయ సంస్కృతి లో ఇలాంటి చర్య లకు అవకాశం లేదని సత్ప్రవర్తన తో చట్ట బద్ధంగా మెసలుకోవాలని కోరారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ పాశ్చాత్య సంస్కృతని, మనం చట్ట బద్ధమైన పౌరులుగా ఇతరుల హక్కులకు బంగం వాటిల్లకుండా జాగ్రత్త గా ఉండాలని, మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్ర మంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర సుదా రాణి,ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి అనురాధ, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్, న్యాయ వాదులు శశిభూషణ్ కాచె,నూనేటి ఆంజనేయులు, సిఐ బుద్దే స్వామి, ఏస్.ఐ టి.శ్రీనివాస్, హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సువర్ణ ప్రనీత్, జె.ఎన్టీయూ ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన

## -మంథని కాకతీయ హై స్కూల్ లో మాక్ ఎలక్షన్

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, ఆగస్టు 01:**

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడం లక్ష్యంగా కాకతీయ హై స్కూల్ లో శనివారం మాక్ ఎలక్షన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం నిర్వహించే ఎన్నికల మాదిరిగానే నామినేషన్ల దాఖలు, ప్రచారం, రహస్య ఓటింగ్, బ్యాలెట్ బాక్స్ ద్వారా ఓటింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వంటి అన్ని దశలను విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. ప్రతి విద్యార్థి తన ఓటు హక్కును వినియోగిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఎలక్షన్ లలో హెడ్ బాయ్ గా బి.కౌశిక్, హెడ్ గర్ల్ విశ్వశ్రీ , స్పోర్ట్ సెక్రటరీ ఓంకార్, డిప్యూటీ హెడ్ బాయ్ నాగచైతన్య, డిప్యూటీ హెడ్ గర్ల్ అంజలి ప్రియ, గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక కార్యకర్త కనుకుంట్ల స్వామి వచ్చేసి విద్యార్థులకు భారత ప్రభుత్వం నిర్వహించే ఎలక్షన్ల గురించి వివరించి,ఓటు హక్కు ఉపయోగం తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఓటు హక్కు విలువ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాల్సిన అవసరంపై అవగాహన కల్పించేందుకు ఈ మాక్ ఎలక్షన్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా తెలుసుకుని, ఓటు యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో చైతన్యవంతమైన పౌరులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఎలక్షన్‌ను విజయవంతం చేశారు.




# సురభి సంస్థ లోగోను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, ఆగస్టు 01:**

140 సంవత్సరాల ప్రాచీన కళ సురభి నుండి మరో సంచార సంస్థ, శ్రీ లక్ష్మి నారసింహ సాయి వేంకటేశ్వర నాట్యమండలి. సురభి సంస్థ లోగోను, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శనివారం మంథనిలో ఆవిష్కరించారు. ఇంకా ఈ కార్యక్రమం లో మంథని ప్రముఖులు కెవిఎల్ఎన్ హరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, శశిభూషన్ కాచే, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాంచంద్రరావు,సంస్థ వ్యవస్థాపకుడు సురభి వెంకటేష్ ప్రసాద్, సింగరేణి రిటైర్డ్ డీజీఎమ్ లక్ష్మి నారాయణ, వంగ రాజసమ్మయ్య, సదాసయ సభ్యులు కొండ సమ్మన్న లతో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# మంథని నుండి జేఎన్టీయూ కళాశాలకు బస్సులు నడపండి

## -మంత్రి శ్రీధర్ బాబును, ఆర్టీసీ ఆర్ఎం, మంథని డీఎంలను కోరిన జేఎన్టీయూ విద్యార్థులు సిబ్బంది

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, ఆగస్టు 01:**

రామగిరి మండలం పన్నూరు గ్రామంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ మంథని యూనివర్సిటీ కళాశాలకు మంథని బస్టాండ్ నుండి కళాశాల ప్రారంభ ముగింపు సమయాలకు బస్సులు నడపాలని కోరుతూ కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు, సిబ్బంది రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను,మంథని బస్సు డిపో మేనేజర్ ను మంథనిలో కలసి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్లకు వాట్సాప్ ద్వారా వినతి పత్రం పంపించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది మాట్లాడుతూ మంథని పట్టణం పరిసర ప్రాంతాల నుండి దాదాపు 20 మంది విద్యార్థిని విద్యార్థులు, 25మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇతర సిబ్బంది ఆర్టీసీ బస్సుల ద్వారా సెంట్నరీ కాలనీ పన్నూరు ఎక్స్ రోడ్ వరకు ప్రయాణిస్తున్నామన్నారు. బస్సు దిగిన తర్వాత పన్నూరు ఎక్స్ రోడ్ నుండి కళాశాల వరకు దాదాపు కిలోమీటన్నర దూరం నడవవలసి వస్తుందన్నారు. ఎండాకాలం, చలికాలం, వర్షాకాలంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, మహిళా సిబ్బంది విద్యార్థినీలు నడిచి వెళ్లడం వల్ల సకాలంలో క్లాసులకు, డ్యూటీలకు వెళ్లలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల విద్యార్థులు పడుతున్న బాధలను విద్యార్థులు వారి తల్లిదండ్రులు, సిబ్బంది జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. విష్ణు వర్ధన్ కు వ్యక్తిగతంగా కలిసి చెప్పుకోగా వెంటనే వారి అవస్థలను అర్థం చేసుకున్న ఆయన మంత్రి శ్రీధర్ బాబుకు, ఆర్టీసీ కరీంనగర్ రీజినల్ మేనేజర్ కు, మంథని బస్ డిపో మేనేజర్ కు వినతి పత్రాలను విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది ద్వారా అందజేయించారు. మంథని నుండి పెద్దపల్లి మార్గంలో వయా జేఎన్టీయూ కళాశాల మీదుగా బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని ఆయన అభ్యర్థించారు. జేఎన్‌టీయూహెచ్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని నుండి గణనీయ సంఖ్యలో విద్యార్థులు, సిబ్బంది మంథనికి,



పెద్దపల్లికి తమ రోజువారీ ప్రయాణం కోసం ఆర్టీసీ ప్రజా రవాణాపై ఆధార పడతారని తెలియజేశారు. ప్రస్తుతం, సరైన బస్సు సర్వీసులు లేకపోవడం వల్ల తమ కళాశాల విద్యార్థులు,సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమయాల్లో, క్రమరహిత రవాణా సౌకర్యాలు, సరిపోని బస్సు షెడ్యూళ్ల కారణంగా విద్యార్థులు, సిబ్బంది కళాశాలకు సమయానికి చేరుకోవడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నారని వీరిలో ఎక్కువ మంది మహిళా సిబ్బంది, విద్యార్థినిలు ఉన్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం వారు పన్నూర్ ఎక్స్ రోడ్ వద్ద దిగి, కళాశాలకు చేరుకోవడానికి చాలా దూరం నడుస్తున్నారని ఇది వారికి చాలా కష్టంగా, అసురక్షితంగా మారుతోందన్నారు. కావున ఆర్టీసీ అధికారులు ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కళాశాల విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఈ న్యాయమైన అవసరాన్ని సానుభూతితో పరిగణించి, మీకు వీలైనంత త్వరగా నిర్దేశిత మార్గంలో ఉదయం కళాశాల ప్రారంభ సమయంలో సాయంత్రం కళాశాల విడుదల సమయంలో ఇటు మంథని అటు పెద్దపల్లి మార్గంలో టిజిఎస్ఆర్‌టిసి బస్సు సర్వీసులను క్రమం తప్పకుండా ఏర్పాటు చేయవలసిందిగా ప్రిన్సిపల్ డాక్టర్ బి. విష్ణువర్ధన్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది అభ్యర్థించారు.

ప్రజావీక్షణం దినపత్రిక

SPORTS/ BUSINESS

02 ఆదివారం ఆగస్టు 2026

www.prajaveekshanam.in




## రుమేష్

# తారంగ పతిరగె సంచలనం

### రికార్డు త్రోతో పసిడి పట్టిన అథ్లెట్ రుమేష్

స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్ 2026 పురుషుల జావెలెన్ త్రో ఫైనల్లో శ్రీలంకకు చెందిన 23 ఏళ్ల యంగ్ అథ్లెట్ రుమేష్ తారంగ పతిరగె సంచలనం సృష్టించాడు. ఏకంగా 89.75 మీటర్ల దూరం జావెలిన్ విసిరి, ఒలింపిక్ ఛాంపియన్లు నీరజ్ చోప్రా, అర్షద్ నదీమ్‌లను ఓడించి పసిడి పతకాన్ని కైవసం చేసుకున్నాడు. చిన్నతనంలో క్రికెట్ ఫాస్ట్ బౌలర్‌గా రాణించిన రుమేష్, తండ్రి ప్రోత్సాహంతో జావెలెన్ త్రో వైపు మళ్లి ఈ స్థాయికి ఎదిగాడు. జావెలెన్ త్రోలో నీరజ్ చోప్రాకు ప్రధాన పోటీదారుగా మారాడు.కామన్వెల్త్ గేమ్స్ 2026 పురుషుల జావెలెన్ త్రో అనగానే అందరి దృష్టి ఒలింపిక్ గోల్డ్ మెడలిస్టులు భారత స్టార్ నీరజ్ చోప్రా, పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్‌లపైనే ఉంది. అయితే గ్లాస్గో వేదికగా శనివారం తెల్లవారుజామున జరిగిన ఫైనల్లో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ శ్రీలంకకు చెందిన 23 ఏళ్ల రుమేష్ తరంగ పతిరగె సంచలన ప్రదర్శన చేశాడు. ఫైనల్లో ఏకంగా 89.75 మీటర్ల దూరం ఈటెను విసిరి పసిడి పతకాన్ని ముద్దాడాడు. దీని ద్వారా కామన్వెల్త్ గేమ్స్ అథ్లెటిక్స్ విభాగంలో శ్రీలంక తరఫున స్వర్ణ పతకం సాధించిన తొలి అథ్లెట్‌గా రుమేష్ రికార్డు క్రియేట్ చేశాడు. ఈ విభాగంలో నీరజ్ చోప్రా రజతం, భారత్‌కే చెందిన యశ్వీర్ సింగ్ కాంస్యం సాధించారు. దీంతో ఆసియా అథ్లెట్లు పోడియంను క్లీన్ స్వీప్ చేశారు. వాస్తవానికి 2026 సీజన్ ప్రారంభం నుంచే రుమేష్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. పర్త్ ట్రాక్ క్లాసిక్ గెలవడంతో పాటు, మార్చిలో 89.37 మీటర్లతో జాతీయ రికార్డు నమోదు చేశాడు. ఆ తర్వాత కెన్యాలోని కిప్ కేనో క్లాసిక్ గెలిచిన అతడు, రోమ్ డైమండ్ లీగ్‌లో ఏకంగా 92.62 మీటర్ల కళ్ళు చెదిరే త్రో విసిరి ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు. ఈ సీజన్‌లో 90 మీటర్ల మార్కును దాటిన ఏకైక అథ్లెట్‌గా నిలిచాడు. ఆ తర్వాత ఓస్ట్రావా గోల్డెన్ స్పైక్, దోహా డైమండ్ లీగ్‌లలో కూడా విజయం సాధించి గ్లాస్గోలో అడుగుపెట్టాడు.అయితే కెరీర్ ప్రారంభం నుంచి రుమేష్.. జావెలిన్ త్రోయర్ కాదు. రుమేష్, కాలేజీలో చదువుతున్న రోజుల్లో క్రికెట్‌లో ఫాస్ట్ బౌలర్‌గా మంచి వేగంతో బంతులు విసిరేవాడు. సుమారు 130 కి.మీ వేగంతో బ్యాటర్లకు బంతులు సంధించేవాడు. కానీ స్వతహాగా డిస్కస్ త్రోయర్ అయిన తన తండ్రి ప్రోత్సాహంతో 2017లో జావెలెన్ పట్టాడు. ఆ నిర్ణయం అతడి జీవితాన్ని మార్చివేసింది. 2022 ప్రపంచ అండర్-20 ఛాంపియన్‌షిప్‌లో 7వ స్థానంలో నిలిచిన రుమేష్, ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్‌లో మైక్, కేల్సీ బార్బర్ అనే ప్రముఖ కోచ్‌ల శిక్షణలో తనను తాను మెరుగుపరుచుకున్నాడు. నిలకడగా 88 మీటర్లకు పైగా ఈటెను విసరడాన్ని అలవాటుగా చేసుకున్నాడు. ఇక గత కొన్నేళ్లుగా ఆసియాలో జావెలిన్ త్రోయర్లు అంటే.. నీరజ్ చోప్రా, అర్షద్ నదీమ్‌ల పేరే వినిపించేది. కానీ గ్లాస్గో విజయంతో రుమేష్.. ఆ కాంబినేషన్‌ను త్రిముఖ పోరుగా మార్చేశాడు. ఈ సీజన్ బెస్ట్ త్రో (92.62 మీటర్లు), కామన్వెల్త్ గోల్డ్ మెడల్‌తో ఉన్న రుమేష్, రాబోయే ఆసియా గేమ్స్‌లో నీరజ్ చోప్రాకు అతిపెద్ద సవాల్‌గా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. ఒకప్పుడు ఫాస్ట్ బౌలర్‌గా ఉన్న కుర్రాడు, ఇప్పుడు ప్రపంచ జావెలెన్ రంగాన్ని శాసించే స్థాయికి ఎదిగాడు.

# విండీస్ టీమ్‌లో భగ్గుమన్న విభేదాలు!

వెస్టిండీస్ హెడ్ కోచ్ డారెన్ సామీపై ఆ జట్టు ఫాస్ట్ బౌలర్ అల్జారీ జోసెఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. తానేం డారెన్ సామీ తొత్తును కాదని, వెస్టిండీస్ ఆటగాడినని స్పష్టం చేశాడు. వ్యక్తిగత కక్షతో తన గురించి అవాస్తవాలు మాట్లాడటం డారెన్ సామీకి తగదని హితవు పలికాడు. తన గురించి అన్నీ తెలిసి కూడా ఎందుకు అసత్యాలు మాట్లాడాడో అర్థం కావడం లేదన్నాడు.డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌లో భాగంగా సొంతగడ్డపై పాకిస్థాన్‌తో వెస్టిండీస్ రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడుతోంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను వెస్టిండీస్ గెలిచి 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అయితే ఈ సిరీస్‌కు అల్జారీ జోసెఫ్ దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతోనే అల్జారీ జోసెఫ్ ఈ సిరీస్ ఆడటం లేదని వెస్టిండీ క్రికెట్ బోర్డు ప్రకటించింది. కానీహెడ్ కోచ్ డారెన్ సామీ మాత్రం భిన్నమైన కారణాన్ని చెప్పాడు. అల్జారీ జోసెఫ్ ఉద్దేశపూర్వకంగానే జట్టు సెలెక్షన్‌కు దూరంగా ఉన్నాడని, పాకిస్థాన్‌తో ఆడటానికి అతను నిరాకరించాడని తెలిపాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. పాకిస్థాన్ మీడియాతో పాటు అభిమానులు అల్జారీ జోసెఫ్‌పై విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించిన అల్జారీ జోసెఫ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'ఈ సిరీస్‌కు ముందు నేను మా హెడ్ కోచ్‌తో మాట్లాడాను. విండీస్ బోర్డుతో కూడా చర్చించాను. ఆ సమయంలోనే బోర్డు నేను వ్యక్తిగత కారణాల వల్ల దూరమయ్యానని ప్రకటించింది. అన్ని విషయాలు తెలిసి కూడా సామీ అలా ఎందుకు చెప్పాడో నాకు అర్థం కావడం లేదు. అతని వ్యాఖ్యలు ఎక్కడికి దారితీస్తాయో నాకు తెలుసు. నా గురించి తెలిసి కూడా ఇలా మాట్లాడటం ఎందుకు? నిజానికి ఈ ఏడాది నేను ఆటకు దూరంగా ఉన్నా. కండరాల నొప్పి కారణంగా నా శరీరం సహకరించడం లేదు. టెస్ట్ ఫార్మాట్ ఆడేందుకు నేను ఏ మాత్రం సిద్ధంగా లేను. ఇవన్నీ తెలిసి కూడా సామీ నాకు వ్యతిరేకంగా మాట్లాడాడు. ఇలా సమయం, సందర్భం లేకుండా ఎలా మాట్లాడుతారు? నేను ప్రొఫెషనల్‌క్రికెటర్‌ను. నా పనిని నేను చేసుకుంటా. నేను వెస్టిండీస్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నా.నేనేం డారెన్ సామీ తొత్తును కాదు. కాబట్టి ఈ వ్యాఖ్యలతో నాకు ఒరిగేదేం లేదు. అయినా నేనేం జట్టు సభ్యులను స్నేహితులుగా మార్చుకునేందుకు ఆడటం లేదు. వెస్టిండీస్ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నా. ఎవర్నీ పట్టించుకోకుండా నా బాధ్యతనే నేను నిర్వర్తిస్తాను.'అని అల్జారీ జోసెఫ్ పేర్కొన్నాడు. ఈ ఇద్దరి వ్యాఖ్యలు వెస్టిండీస్ క్రికెట్‌లోని విభేదాలను బయటపెట్టాయి. వెస్టిండీస్, పాకిస్థాన్ మధ్య రెండో టెస్ట్ ఆదివారం నుంచి ప్రారంభం కానుంది.

# కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్ల విశ్వరూపం

### ఏడుకు పెరిగిన భారత్ స్వర్ణ పతకాల సంఖ్య

స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్ల విజయ పరంపర కొనసాగుతోంది. శనివారం జరిగిన బాక్సింగ్ ఈవెంట్లలో ఇద్దరు బాక్సర్లు.. నిమిషాల వ్యవధిలో రెండు స్వర్ణ పతకాలను సొంతం చేసుకున్నారు. మొత్తంగా సుమారు గంట వ్యవధిలో భారత బాక్సర్లు మూడు పతకాలు సాధించి క్రీడాభిమానులను మురిపించారు. మహిళల విభాగంలో ప్రీతి పవార్ , జైస్మిన్‌లు పసిడి పతకాలతో మెరవగా, పురుషుల విభాగంలో జాదుమణి సింగ్ రజత పతకాన్ని ముద్దాడి భారత్ పతకాల పట్టికను మరింత ముందుకు తీసుకెళ్లారు. మహిళల విభాగంలో 22 ఏళ్ల యువ బాక్సర్ ప్రీతి పవార్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఫైనల్ పోరులో చురుకైన కదలికలు, శక్తివంతమైన పంచ్‌లతో ప్రత్యర్థిపై విరుచుకుపడి విజయాన్ని అందుకుంది. ఈ కామన్వెల్త్ గేమ్స్ 2026 బాక్సింగ్ విభాగంలో భారత్‌కు మొట్టమొదటి స్వర్ణ పతకాన్ని అందించిన బాక్సర్‌గా ప్రీతి పవార్ నిలిచింది. ఫైనల్‌లో కెనడాకు చెందిన స్కార్లెట్ సవన్నా డెల్గాడోను ప్రీతి 5-0 తేడాతో మట్టికరిపించింది. దీంతో ప్రీతి పవార్ ఫైనల్ మ్యాచ్‌ను వన్ సైడ్ చేసేసింది.ప్రీతి ఇచ్చిన జోష్‌తో బరిలోకి దిగిన ప్రపంచ ఛాంపియన్, ఆర్మీ బాక్సర్ జైస్మిన్ లంబోరియా తన అనుభవాన్నంతా ఉపయోగించి రింగ్‌లో ప్రత్యర్థికి చుక్కలు చూపించింది. పంచ్‌ల వర్షం కురిపిస్తూ ఏకపక్షంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఫైనల్‌లో నార్తర్న్ ఐర్లాండ్‌కు చెందిన మైఖేలా వాల్ష్‌పై జైస్మిన్ ఏకంగా 5-0 తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో నిమిషాల వ్యవధిలోనే భారత్ ఖాతాలో రెండు స్వర్ణాలు చేరాయి. జైస్మిన్ సాధించిన ఈ విజయంతో కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారతదేశం సాధించిన మొత్తం స్వర్ణ పతకాల సంఖ్య 7కు చేరుకుంది. మరోవైపు పురుషుల ఫైనల్లో పోరాడిన భారత బాక్సర్ జాదుమణి సింగ్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో చివరి వరకు పోరాడినప్పటికీ, స్వల్ప తేడాతో విజయాన్ని చేజార్చుకొని రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. మొత్తంగా గంట వ్యవధిలోనే భారత్ రెండు స్వర్ణాలు, ఒక రజతం సాధించింది.






# నా అటిట్యూడ్ వల్లే జట్టులో చోటు కోల్పోయా

ఎప్పుడూ కెప్టెన్సీ కోసం ఆడలేదు.. ఓ ఇంటర్వ్యూలో హార్దిక్ పాండ్యా ఆసక్తికర వ్యాఖ్యలు కెరీర్ ప్రారంభంలో తన ఆట కంటే అటిట్యూడ్ నచ్చకనే జట్టు నుంచి తప్పించేవారని హార్దిక్ పాండ్యా తెలిపాడు. అప్పుడు తనకు ఈ విషయం తెలిసేది కాదని చెప్పుకొచ్చాడు. గాయంతో భారత జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా.. బెంగళూరులోని బీసీసీఐ సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. టీమిండియా తదుపరి వైట్ బాల్ సిరీస్‌లు ఆడేందుకు సిద్ధమవుతున్నాడు.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హార్దిక్ పాండ్యా తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను ఎప్పుడూ కెప్టెన్సీ కోసం ఆడలేదని, జట్టు కోసమే ఆడానని తెలిపాడు. 'సారథ్యం విషయానికి వస్తే.. నాకు నేను ఎప్పుడూ సందేహించలేదు. ఎందుకంటే నేను ఎప్పుడు పదవులు కోసమో లేక నా మాట నెగ్గించుకోవడానికో ఆడను. నేను కెప్టెన్ కాకపోయినా జట్టులో నాయకుడిలాంటి వాడినని భావిస్తాను. జట్టులో నాది ఒక ప్రత్యేకమైన, ప్రభావవంతమైన పాత్ర అని నాకు తెలుసు. నేను చెప్పే మాటలను జట్టులో 11 మంది ఆటగాళ్లు వింటారు.నాయకుడిగా ఉండటానికి కెప్టెనే కానవసరం లేదనేది నా నమ్మకం. ఒక ఆటగాడిగా కూడా నాయకుడిగా ఉండవచ్చు. నేను చాలా అదృష్టవంతుడిని, కృతజ్ఞుడిని అని భావిస్తున్నా. నేను కెప్టెన్సీ కోసం ఎప్పుడూ ఆడలేదు. ప్రతి క్రికెటర్ కల దేశానికి ప్రాతినిథ్యం వహించడమే. కానీ కెప్టెన్సీ అనేది ఒక అదనపు గౌరవం. అయితే ఆ సంతోషం నాకు కొద్ది నిమిషాలు మాత్రమే నిలిచింది. ఆ తర్వాత జట్టును ఎలా మెరుగుపర్చగలననే ఆలోచించాను. ఆ సమయాన్ని నేను ఆస్వాదించాను. అయితే వాటిని నేను మనసుకు తీసుకోను. ఎందుకంటే అవి ఏ క్షణంలోనైనా మనల్ని విడిచివెళ్లిపోవచ్చు. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడం నాకు ముఖ్యం కాదు. ఎందుకంటే అది నాకు అనవసరం. నా పనితో నేను సంతోషంగా ఉన్నానా లేదా? అన్నదే నాకు ముఖ్యం. నేను క్రికెట్ నుంచి బ్రేక్ తీసుకోవడానికి ప్రధాన కారణం నా మనసును ఉత్తేజపరుచుకొని, ఆ పాత ఉత్సాహాన్ని తిరిగి పొందడమే. కేవలం ఆటను ఆస్వాదించడానికే ప్రయత్నిస్తాను.నేను కష్టపడేది కేవలం నా కోసమే. నా సంతోషం, మనశ్శాంతి కోసమే, ఇతరుల కోసం కాదు. అంతా సవ్యంగా సాగినప్పుడు నేను విమర్శకులపై ప్రతీకారం తీర్చుకున్నానని అందరూ అనవచ్చు. కానీ అది నా ఉద్దేశం ఏ మాత్రం కాదు. నాకు నేను సంతృప్తి చెందడమే నా ఏకైక లక్ష్యం. నేను వచ్చిన నేపథ్యం. నా ప్రయాణం ఆధారంగా నేను ప్రత్యేకంగా నిలబడాల్సి వచ్చింది. నా వ్యక్తిత్వం మొదటి నుంచి పూర్తిగా భిన్నంగా ఉండేది. అందుకే నేను ఎదిగే క్రమంలో చాలా సమస్యలను ఎదుర్కొన్నాను.నాకు రంగురంగుల వస్తువులు అంటే ఇష్టం.నేను ఎప్పుడూ చురుకుగా.. హాస్య భరితంగా ఉండేవాడిని. నేను సాధారణ సాంప్రదాయ క్రికెటర్లలా కాకుండా.. కాస్త భిన్నమైన వ్యక్తిని. ఇప్పుడు అది నాకు అనుకూలంగా ఉండొచ్చు. కానీ తొలినాళ్లలో నన్ను చాలా జట్టు నుంచి తొలగించారు. పరుగులు చేయనందవల్ల కాదు.. నా అటిట్యూడ్ నచ్చకనే జట్టు నుంచి తప్పించేవారు. అప్పుడు అటిట్యూడ్ అంటే ఏంటో కూడా నాకు తెలియదు. దాని గురించి నాకేమీ అవగాహన కూడా లేదు.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# టాక్సిక్ ట్రైలర్ 8న గ్రాండ్‌గా విడుదల

కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ వరల్డ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే అప్డేట్ అందించారు. సినిమా ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర యూనిట్ తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్ ను అధికారికంగా ప్రకటించడంతో పాటు, ఒక సరికొత్త పోస్టర్ ను విడుదల చేసి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు. గీతూ మోహన్ దాస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ సాలిడ్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే సినీ వర్గాలలో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. రీసెంట్ గా రామాయణ ప్రాజెక్ట్ తో పాటు రావణాసురుడి పాత్రలో యష్ గెటప్ మరియు ప్రెజెన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ సినిమా కంటే ముందే బాక్సాఫీస్ ముందుకు రాబోతున్న 'టాక్సిక్' తో యష్ ఏ స్థాయిలో విధ్వంసం సృష్టిస్తాడనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో తాజాగా విడుదల చేసిన బ్లాక్ అండ్ వైట్ పోస్టర్ సినిమా మూడ్ ఏంటో స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ పోస్టర్ తో పాటు మేకర్స్ అనౌన్స్ చేసిన వివరాల ప్రకారం, ఈ భారీ బ్జడెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా ట్రైలర్ ను వచ్చే ఆగస్టు 8 న అత్యంత గ్రాండ్ గా లాంచ్ చేయనున్నారు. ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి వంటి స్టార్ హీరోయిన్లు, నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ (మరియు మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్)సంయుక్తంగా అత్యంత భారీ బ్జడెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఇక కేజీఎఫ్ లాంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత కేవీఎన్ ప్రొడక్షన్స్ తో యష్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్ పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి.




# కొరియన్ కనకరాజు ట్రైలర్ విడుదల

వరుణ్ తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితిక నాయక్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం మూవీ ట్రైలర్‌ను విడుదల చేసింది. థ్రిల్, హాస్యం, హారర్ అంశాలను మేళమించి మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. సత్య కీలక పాత్ర పోషిస్తున్న ఈమూవీకి తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. కొరియన్ కనకరాజు పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని కలిగించగా.. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఉన్న హైప్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. తాజా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. ఈ సినిమా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందినట్లు తెలుస్తోంది. అనంతపురానికి చెందిన ఓ సాధారణ యువకుడు, కొరియన్ మాఫియా ప్రపంచం మధ్య జరిగే ఆసక్తికర పరిణామాలే కథకు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. హారర్, కామెడీ, యాక్షన్ అంశాలను దర్శకుడు మేర్లపాక గాంధీ వినోదాత్మకంగా రూపొందించినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ రెండు విభిన్న షేడ్స్‌లో కనిపించనున్నట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఒకవైపు అనంతపురం యువకుడిగా మాస్ బాడీ లాంగ్వేజ్‌తో అలరిస్తూనే, మరోవైపు కొరియన్ మాఫియా డాన్ పాత్రలో స్టైలిష్ లుక్, స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. రెండు పాత్రలకు భిన్నమైన హావభావాలు, బాడీ లాంగ్వేజ్, మేకోవర్‌తో వరుణ్ తేజ్ చూపించిన వైవిధ్యం అభిమానులను ఆకట్టుకుంటోంది. ట్రైలర్‌లో నటుడు సత్య చెప్పిన పంచ్ డైలాగులు నవ్వులు పూయిస్తున్నాయి. ఆయన కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ట్రైలర్‌ను చూసిన ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. హీరోయిన్ రిథికా నాయక్ తన గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు మంచి ఆదరణ పొందగా, ట్రైలర్‌లో ఎస్. థమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా యాక్షన్, హారర్ సన్నివేశాల్లో థమన్ సంగీతం సినిమాకు అదనపు బలంగా కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్, సెట్స్, సాంకేతిక నాణ్యత సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలియజేస్తున్నాయి. ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'కొరియన్ కనకరాజు' ఇప్పటికే మంచి పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి. హారర్, కామెడీ, యాక్షన్, ఎమోషన్‌లతో కూడిన పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.




# జూలో రెండు జంతువులను దత్తత తీసుకున్న అన్నా కొణిదెల

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల (అన్నా లెజినోవా) మరోసారి తన సేవా దృక్పథంతో ప్రశంసలు అందుకుంటున్నారు. గత కొంతకాలంగా సోషల్ మీడియాలో చురుకుగా ఉంటున్న ఆమె.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తనకున్న గౌరవాన్ని తరచూ పంచుకుంటూ అభిమానులకు మరింత చేరువవుతున్నారు.రష్యాలో జన్మించినప్పటికీ భారతీయ ఆచారాలను పాటిస్తూ పూజలు, పండుగలు, కుటుంబ వేడుకల్లో సంప్రదాయ దుస్తులతో కనిపించే అన్నా కొణిదెలకు ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి ఆదరణ ఉంది. ఇప్పుడు ఆమె తీసుకున్న మరో నిర్ణయం అందరి ప్రశంసలను అందుకుంటోంది. తాజాగా అన్నా కొణిదెల హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని రెండు జంతువులను దత్తత తీసుకున్నారు. అందులో ఒకటి ఆసియా ఏనుగు, మరొకటి రాయల్ బెంగాల్ టైగర్. ఈ జంతువుల ఆహారం, వైద్య సంరక్షణతో పాటు ఇతర నిర్వహణ ఖర్చులను ఇకపై ఆమె భరిస్తారని సమాచారం. జూ పార్క్‌లో ఆయా జంతువుల వద్ద అన్నా కొణిదెల దత్తత తీసుకున్నట్లు ప్రత్యేక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఇంతకుముందు పవన్ కళ్యాణ్ కూడా విశాఖపట్నం జూలో జిరాఫీలను దత్తత తీసుకుని జంతు సంరక్షణకు తన వంతు సహకారం అందించారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో అన్నా కొణిదెల కూడా ముందుకు రావడం అభిమానులను ఆకట్టుకుంటోంది.






# 9న మహేశ్ బాబు పుట్టిన రోజు

వారణాసి నుంచి అప్‌డేట్ కోసం అభిమానుల చూపు సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే నెల ఆగస్టు వచ్చేసింది. ప్రతి ఏడాది ఆగస్టు 9న మహేష్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో భారీ స్థాయిలో సందడి నెలకొంటుంది. ఈసారి కూడా అభిమానులు ఎస్ఎస్ఎంబీ మంత్ పేరుతో సెలబ్రేషన్స్ ప్రారంభించగా, అందరి దృష్టి ఇప్పుడు ఒకే విషయంపై ఉంది.. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వారణాసి' సినిమా నుంచి ఏదైనా ప్రత్యేక అప్‌డేట్ వస్తుందా అని చూస్తున్నారు. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలిచింది. అడ్వెంచర్ నేపథ్యంలో భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆసక్తి నెలకొంది. మహేష్ బాబు కూడా ఈ సినిమా కోసం పూర్తిగా కొత్త లుక్, ప్రత్యేకమైన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో కనిపించనున్నట్లు సమాచారం. చిత్ర బృందం ఇప్పటికే సినిమా షూటింగ్‌లో కీలక భాగాన్ని పూర్తి చేసినట్లు సమాచారం. ప్రస్తుతం మరికొన్ని భారీ యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా లుక్ గోప్యంగా ఉండేలా రాజమౌళి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని, అందుకే మహేష్ బాబు ఇటీవల కాలంలో పబ్లిక్ ఈవెంట్లకు కూడా చాలా తక్కువగా హాజరవుతున్నారని తెలుస్తోంది. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన సినిమాలకు సంబంధించిన పోస్టర్, టీజర్ లేదా గ్లింప్స్ విడుదల చేయడం గత కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా 'వారణాసి' నుంచి ప్రత్యేక అప్‌డేట్ ఉంటుందనే ఆశతో అభిమానులు ఎదురుచూస్తున్నారు.



Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com